వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 17, ఫిబ్రవరి 2025
16 పేజీలు

## టిపిసిసి ప్రసిడెంట్‌ను కలసిన మాజీ మేయర్



16లో..



2 లో..

## బీఆర్ఎస్ బాటలోనే
# కాంగ్రెస్ నడుస్తుంది...

కాంగ్రెస్, బీఆర్ఎస్ బొమ్మ బొరుసు...

మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీ జె పీ గెలుస్తుంది..

తెలంగాణాకు కేంద్రం ఇచ్చిన లెక్కలు ...

ఇప్పటికే కేంద్రం తెలంగాణ కు 10 లక్షల కోట్లు ఖర్చు..

మరో 10 లక్షల కోట్లు రుణాల రూపేన సహాయం

విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి...

హన్మకొండ బ్యూరో, (ప్రభాత వార్త): రాష్ట్రం లో బీ అర్ ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ పరిపాలన ఉందని,రెండు బొమ్మ బొరుసు అని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. టీచర్స్ ఏం ఎల్ సి ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ మూడు ఎమ్ ఎల్ సి స్థానాల్లో బీ జె పీ గెలుస్తుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన లక్షల కోట్ల నిధులు, రుణాల వివరాలు వెల్లడించారు. మతి లేని వారి మాటల్లో నిజం లేదని ఇప్పటికైనా నిజం తెలుసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ కోసం రూ. 10 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు.



## అమ్మవార్లకు..
# ఆఖరి మొక్కులు..



2 లో..

తాడ్వాయి, ప్రభాతవార: నాలుగురోజుల పాటుఅంగరంగా వైభవంగా మినిజాతర సాగింది. శనివారం అమ్మవార్లను గద్దెలనుంచి వనప్రవేశంకు వెల్లినట్లుగ పూజారులు గద్దెలకు శనివారం సాయంత్రం చేరుకున్నారు. భక్తుల రద్దీ కొనసాగుతుంది. పోలీసులు భద్రతాచర్యలు చేపట్టారు. గద్దెలపై పూజారులు ప్రత్రేక పూజలు చేసి ఆమామవార్లకు మొక్కులు సమర్పించారు.

గద్దెలనుంచి గుడికి తరలిన పూజారులు,

మేడారం, కన్నెపెల్లి ఆలయాల్లో ప్రత్యేకపూజలు,

పటిష్టభద్దతగా పోలీసులు,

ఊరంతా కదిలె, అమ్మవార్లను గుడికిచేర్చె..

పస్ర సి.ఐ, తాడ్వాయి ఎస్సై భద్రతా చర్యలు చేపట్టె..

## ప్రకృతి వనం ధ్వంసంపై
# కేసు నమోదు!

వివరాలు వెల్లడించిన ఎస్ఐ మ్యాక అభినవ్




16లో..

కాటారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగయ్యకుంటలో చేపట్టిన ప్రకృతి వనం కొంతమంది దుండగులు ధ్వంసం చేశారు. ఈమేరకు 'ప్రభాతవార్త' కబ్జా కోరల్లో పల్లె ప్రకృతి వనం అనే కథనాన్ని ఆదివారం ప్రచురితం చేసింది. కాగా ఇది వరకే రేగులగూడెం పంచాయతీ కార్యదర్శి బండారి క్రిష్ణవేణి అధికారుల ఆదేశాల మేరకు ధ్వంసం జరిగినట్లు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో పోలీసులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి నలుగురిపై కేసు నమోదు చేసి వివరాలను వెల్లడించారు.

## మంత్రి సీతక్క ఇలాఖాలో
## రాజ్యమేలుతున్న
# అధికారుల అలసత్వం..

2లో

విద్యార్థి మరణం పైన ఆగ్రహం వ్యక్తం చేసిన ఆదివాసీ సంఘాలు..

అరుగంటల పాటు పాఠశాల ముందు ఆందోళన..

స్పందించని గిరిజన సంక్షేమ విద్యాశాఖ అధికారులు..

శోక సముద్రంలో కుటుంబ సభ్యులు...

ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు అందుబాటులో ఉండడం లేదని ప్రజల ఆరోపణ...

ఉపాధ్యాయుల తీరు విద్యార్థులకు శాపంగా మారుతోంది..?



# బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తుంది...



మొదటిపేజీ తరువాయి

మరో రూ. 10 లక్షల కోట్లు రుణాలరూపంలో ఇచ్చామన్నారు. రామగుండంలో రూ. 7వేల కోట్లతో యూరియా యూనిట్, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, జాతీయ రహదారుల కోసం రూ. 1.20 లక్షల కోట్లు, రూ. 80 వేల కోట్ల నిర్మాణం కొనసాగుతుందని, వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, రామప్ప దేవాలయానికి రూ. 150 కోట్ల కేటాయింపు, యూనిస్కో గుర్తింపు, 40 రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ, కొమురవెల్లి రైల్వే స్టేషన్, సమ్మక్క సారాలమ్మ దేవాలయ అభివృద్ధికి రూ. 1000 కోట్లు, ఎయిమ్స్ ఆసుపత్రికి నిర్మాణానికి రూ.1350 కోట్లు, హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ కు పచ్చజెండా, ఎన్టీపీసీ 850 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, ఫ్లోటింగ్ యూనిట్, ఎరువులపై రూ. 60వేల కోట్ల సబ్సిడీ, కిసాన్ సన్మాన్ నిధి, గ్రామ పంచాయితీలకు రూ. 13వేల కోట్లు, ఇన్ కంట్యాక్స్ రూ. 12.75 లక్షల వరకు తగ్గింపు, జహీరాబాద్ లో ఇండస్ట్రియల్ పార్కు, ఐదు కేజీల ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు అని ఆయన లెక్కలతో సహా విలేఖరుల సమావేశంలో వివరించారు.

### 2018లో బీఆర్ఎస్ చంకలు గుద్దుకున్నారు..

తెలంగాణకు ఏం చేశారనే వారి నోళ్లను ఆధారాలతో సహా నిరూపించి మూయించారు. ప్రాగా టూల్స్, ఐడీపీఎల్, హెచ్ ఎంటీ, ఆల్విన్ లాంటి అనేక సంస్థలు మూతపడ్డాయన్నారు. బయ్యారం సంస్థ స్థాపించాలంటే లాభమా? నష్టమా? అనే సర్వే ప్రకారం ముందుకు వెళతామన్నారు. బయ్యారంపై కేంద్రం ప్రకటన చేయలేదన్నారు. తామే ఏర్పాటు చేస్తామని 2018లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ లు చంకలు గుద్దుకున్నారని చెప్పారు. వాస్తవంగా ఆ సంస్థ రావాలనే తనకూ ఉందని, కానీ స్టీల్ లభ్యత ఉండదని తెలిసిన తరువాత ప్రజల డబ్బును నష్టం చేయలేమన్నారు.

### బీజేపీకి సానుకూల ఫలితాలు..

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు ఉపాధ్యాయ, పట్టభద్రుల మూడు ఎన్నికల్లోనూ బీజేపీ పోటీ చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మూడుస్థానాల్లో బీజేపీకి సుహృద్భావ వాతావరణం కనిపిస్తుందని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. బీజేపీకి ఈ ఎన్నికలు పూర్తి సానుకూల ఫలితాలను ఇవ్వబోతున్నాయని తెలిపారు.

### అసంతృప్తి జ్వాలలు..

బీఆర్ ఎస్ పట్ల వ్యతిరేకతతో గతంలో ప్రజలు మార్పు కావాలని కోరుకున్నారు. ఆ మార్పు రేవంత్ రెడ్డి ఉపన్యాసాలు, రాహుల్ ప్రసంగాలతో మభ్యపెట్టడం వల్ల అధికారంలోకి వచ్చారు. కానీ ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్యారంటీలు, హామీలు అమలు చేయడంలో, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో హస్తం పూర్తి వైఫల్యం చెందింది. రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ అసంతృప్తి బాహాటంగానే వెళ్లగక్కుతున్నారు. బీఆర్ఎస్ కు పదేళ్లలో అసంతృప్తి రాగా, కాంగ్రెస్ ఏడాదిలోనే అసంతృప్తి సెగలు తగుతున్నాయి.

### మండలిలో అన్ని సమస్యలు లేవనెత్తుతాం..

శాసనమండలి ప్రాధాన్యతను తగ్గించేలా బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. సభ్యులందరినీ మూకుమ్మడిగా టీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉద్దేశ్యాలను దెబ్బతీశారు. ఈ కౌన్సిల్ ఉద్దేశ్యం ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను లేవత్తుతామన్నారు. సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక సూచనలతో రాజ్యాంగ నిర్మాతలు లెజిస్లేటివ్ కౌన్సిల్ కు రూపకల్పన చేశారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల కోసం, స్థానిక సంస్థల ఉద్యోగుల కోసం అదనపు అవకాశాలను కల్పించారు. వీరి నేతృత్వంలో లెజిస్లేటివ్ కౌన్సిల్ లో శాసనసభ చట్టం చేసి పంపిస్తే దానిపైన మరింత లోతుగా విశ్లేషణ పంపిస్తే వాటిపైన విద్యావంతులు మరిన్ని సూచనలు చేసి ప్రభుత్వానికి పంపించేవారన్నారు. ఈ రోజు ఆ పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను శాసనమండలి ద్వారా నెరవేర్చాలని మూడు స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని ఉద్యమకారులు, జేఏసీలో పనిచేసిన సంఘాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్ధతునిస్తున్నారు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

### బీజేపీ విజయం..

సర్వోత్తం రెడ్డి వరంగల్, ఖమ్మం నుంచి పోటీ చేస్తున్నారని అన్ని సంఘాలు, ఉపాధ్యాయులు అభిమానించే వ్యక్తి అని అన్నారు. బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ నుంచి కొమురయ్య ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి అంజిరెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రజలు, పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఆశీస్సులతో విజయం సాధిస్తామన్నారు.

### నిస్సహాయ స్థితిలో కాంగ్రెస్..

వందరోజుల్లో ఆరుగ్యారంటీ అమలు సంవత్సరం పూర్తి అయినా కాంగ్రెస్ వైఫల్యం చెందిందన్నారు. రైతాంగ, నిరుద్యోగులు, విద్యారంగం ఏ ఒక్కటి అమలు చేయలేని నిస్సాహాయ స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. ప్రతీ వారానికి ఒకసారి వైఫల్యాలను మళ్లించేందుకే ప్రజల్లో వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని కొత్త అంశాల వైపు మళ్లిస్తూ సీఎం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

### బీఆర్ఎస్, కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాళా తీయించాయి..

నరేంద్ర మోదీ ప్రభుత్వం డీఎలు ఎప్పటికప్పుడు అందిస్తుందన్నారు. కానీ ఈ రాష్ట్రంలో అతీగతీ లేదన్నారు. బీఆర్ఎస్ అప్పు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించి కుటుంబం అంతా దోచుకున్నదని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే దిశలో పాలిస్తుందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు అప్పుల పాలు చేశాయన్నారు. భూములు అమ్ముదాం, అప్పులపైనే ప్రభుత్వానికి దృష్టి ఉందని, హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ఈ ప్రభుత్వాలకు ఒక కార్యాచరణ ప్రణాళిక, రోడ్ మ్యాప్ లేదన్నారు. ఎక్కువ రోజులు ఆరోపణలు, విమర్శలు చేసినంత మాత్రాన తెలంగాణ ప్రజల కడుపు నిండదన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు.

ఏ ఒక్క బీసీ సంఘమైన కాంగ్రెస్ వేసిన సర్వేకు ఆమోదం తెలిపారా?అని ప్రశ్నించారు. బీజేపీ కులగణనను సమర్థిస్తుందన్నారు. బీజేపీ ఎప్పుడైనా బీఆర్ఎస్ తో కలిసిందా? అని అడిగారు. తాము కుంభకోణాలు, అవినీతిని ఎప్పటికీ సహించబోమన్నారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల్ ప్రేమెందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు వాన్నాల శ్రీరాములు,ధర్మారావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు, బిజెపి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్లకు.. ఆఖరి మొక్కులు..

మొదటిపేజీ తరువాయి

గ్రామస్తులను, భక్తులను సల్లంగ సూడాలని మీ దీవెనెలే,మాకు కొండంత అండగా ఉంటాయని సమ్మక్క పూజారులు, కన్నెపెల్లెలో సారలమ్మ పూజారులు దీవెనెలు తీసుకున్నారు. గద్దెల నుంచి డోలివాయిద్యాలతో కదిలిగుడికి, చేరుకున్నారు. పూజారుల ఇండ్లలో చివరిరోజు అయినందున ఇండ్లన్ని నీళ్లతో శుభ్రంచేసి అలంకరించారు. పూజాకార్యక్రమాలు చేశారు. సమ్మక్క సారలమ్మలకు దూప, దీప నైవేద్యాలను సర్పించారు. ఆడబిడ్డలు అమ్మవార్లకు అంరిని సల్లంగా సూడాలని మొక్కులు సమర్పించారు.

### ఆదివారం అలుపెరుగని మొక్కులు,,,!!

భక్తులు అదివారం సెలవుదినం కావడంలో ఇసుకపోస్తె రాలనివిధంగా వచ్చారు.అలుపెరుగని మొక్కులను సమర్పించారు. ఉదయ మె మేడారం సందర్శించి జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేశారు. నిలువెత్తు బంగారంతో గద్దెలకు చేరుకున్నారు .ఈమూడు రోజులు మినిజాతర జరిగింది. ఒకవైతై ఈఆదివారం అంతపబ్లిక్ వస్తారు. పోలీసులు కూడకంట్రోల్ చేయలేక ఇబ్బందిపడినట్లు తెలసింది. కిక్కిరిసిన భక్తులుగద్దెలపై దర్శనంకోసం ఉండటంతో పోలీసులు ఇబ్బందిపడ్డారు. జాతర పరిస రాలలో ఎక్కడచూసినా జనమె జనంగా ఆదివారం మారింది..

### గుడులలో కొలువుదీరిన దేవతలు,,!!

గద్దెలపై కొలువున్న దేవతలకు లక్షలాదిమంది భక్తులు మొక్కులు సమర్పించారు. జాతరముగిశాక దేవతలు గమ్యస్తాలైన గుడులకు చేరుకున్నారు. శనివారంరాత్రి పూజారులు తరలించి పూజలుచేశారు. గ్రామస్తులు, భక్తులు చివరిమొక్కులు సమర్పించుకున్నారు.

### ఆదివారంపూజారులు అడవికి!

చివరిసారిగా అడవితల్లికి మొక్కులు సమర్పించుటకు పూజారులు వెల్లనున్నారు. నాలుగురోజుల పాటుజాతరనిర్వహణ జరిగింది. అమ్మవార్లకొలువులో అందరుఉన్నారు. అడవిలో భక్తులు విడిదిచేసి వంటావార్పుచేసి అక్కడకూడ దేవతలను యాది చేసుకుకున్నారు.కాని వేలాదిమంది భక్తుల రోదనలు భరించింది. అడవితల్లికి ఎవరు మొక్కలేదు. సమ్మక్కపూజారులు అడవికి వెల్లి యాటను మొక్కులిచ్చారు.

# మంత్రి సీతక్క ఇలాఖాలో రాజ్యమేలుతున్న అధికారుల అలసత్వం...

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త:**

బాగా చదువుకొని తమ జీవితాన్ని బాగు చేసుకోవాలని ఆశపడిన గిరిజన విద్యార్థి ఆశయం అడియాశగా మారింది. తల్లి తనబిడ్డపైన పెట్టుకున్న నమ్మకం శవంగా మారింది.పేరూరు ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న సోయం వినీత్ మరణం పైన ప్రభాత వార్త కథనం..

పేరూరు బాలురు ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న సోయం వినీత్ మంగళవారం జ్వరంతో చనిపోయిన ఘటన విధితమే...వినీత్ మేనమామ శ్రీకాంత్ ఈ వివరాలు మీడియాకి తెలిపారు..గురువారం రోజు తనకు తలనొప్పిగా ఉన్నదని అంటే నర్సు మేడంకి చెప్తే టాబ్లెట్ ఇచ్చిందని విద్యార్థి అన్నట్లు మేన మామ చెప్తున్నారు. ప్రధాన ఉపాద్యాయుడు, వార్డెన్ సెలవు మీద వెళ్లడంతో పట్టించుకునే వారు లేక ఇంటికి వచ్చాను అని విద్యార్థి మేనమామ శ్రీకాంత్ కి చెప్పినట్టు తెలుస్తోంది. శనివారం దగ్గరలో ఉన్న ఒక ప్రైవేట్ డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినానని శ్రీకాంత్ చెప్పారు. శనివారం సాయంత్రం విద్యార్థి పరిస్థితి విషమించడంతో ఏటూరునాగారం ప్రభుత్వ దావఖానకు తీసుకెళ్లగా అక్కడ మరణించాడని వైద్యులు తెలిపారని విద్యార్థి మేనమామ మీడియా కు తెలియజేసారు...

### మంత్రి ఇలాఖాలో అధికారుల అలసత్వం రాజ్యమేలుతోంది..?

ప్రధాన ఉపాద్యాయుడు,వార్డెన్ పట్టించు కోకపోవడం కారణంగానే సోయం వినీత్ చనిపోయాడు అని విద్యార్థి తల్లి, ఆదివాసీ సంఘాలు సుమారు అరుగంటల పాటు ఆశ్రమ పాఠశాల ఆవరణలో ధర్నా చేశారు. ఆశ్రమ పాఠశాల ఆవరణలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమం దగ్గరకు ఏటూరునాగారం ఐటీడీఏ విద్యాశాఖ అధికారులు ఎవరు రాలేదు అని ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపించారు. ఒక గిరిజన విద్యార్థి జ్వరంతో మరణిస్తే విద్యా శాఖా అధికారి అయిన డిడి విద్యార్థి మరణం గురించి తెలుసుకోవడానికి ఎందుకు రాలేదని ఆదివాసీ నాయకులు నర్సింహామూర్తి, ఉయిక శంకర్ మండిపడ్డారు.గిరిజన మంత్రి ప్రాతినిధ్యం వహించే ములుగు జిల్లాలోని అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడం పైన ప్రజల్లో నిరసన వ్యక్తం అవుతోంది.ఇది ప్రజా పాలన కాదు అధికారుల పాలన అని అని ప్రజలు మాట్లాడుకోవడం విశేషం..

### అందుబాటులో లేని ప్రధాన ఉపాధ్యాయుడు, వార్డెన్..?

ములుగు జిల్లాకు చివరి మండలం వాజేడు. ఈ మండల పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో 120 మంది గిరిజన విద్యార్థులు చదువుతున్నారు. వీరికి విద్య ను బోధించడం మాట దేవుడు ఎరుగును కానీ ఆరోగ్య సమస్యలు తలెత్తితే పట్టించుకునే నాథుడే కరువు అని తోటి విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సక్రమంగా మెనూ అందడం లేదని విద్యార్థులు తమ తల్లితండ్రుల వద్ద వాపోతున్నారని తెలుస్తోంది. జిల్లాలోనే చివరి మండలం కావడంతో పర్యవేక్షణ చేయడానికి విద్యాశాఖా అధికారులకు కష్టతరంగా ఉండడం ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులకు వరంగా మారుతోంది. దీనితో వారు ఆడింది ఆట పాడింది పాట అనే విధంగా తయారు అయింది...

### ఉపాధ్యాయుల తీరు విద్యార్థులకు శాపంగా మారుతోంది..?

గిరిజన బిడ్డలకు విద్యా బుద్దులు నేర్పి వారిని ప్రయోజకులను చేసే ఉద్దేశంతో గిరిజన అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలను స్థాపించింది. డిడి, డిటిడిఓ లను పర్యవేక్షణ కొరకు నియమించారు. ప్రతి యేటా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఉన్నట్టు లెక్కలు చూపుతున్నారు.కానీ క్షేత్ర స్థాయిలో అవేవి కనిపించడం లేదని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఉపాధ్యాయుల సమయ పాలన పాటించడం లేదని అనేక విమర్శలు ఉన్నాయి. అయినా అధికారులు చక్కబెట్టే ప్రయత్నం చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి.దీనితో ఉపాధ్యాయుల పని తీరు గిరిజన విద్యార్థులకు శాపంగా మారుతోందని ఆదివాసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.విద్యార్థి మృతి పై బంధువులు,ఆదివాసి సంఘాలు ఆరు గంటలపాటు ధర్నా చేస్తూన్న సంఘటన పై వార్త క్రైమ్ ప్రతినిధి ఐటిడిఏ పీఓ ను చరవాణిలో సంప్రదించగా,పిఓ సీసీ చరవాణిలో అందుబాటులోకి వచ్చి పిఓ మేడం బిజీగా ఉన్నారని తెలిపారు.ఆశ్రమ పాఠశాలలో విద్యార్థి మృతి చెందిన విషయం తెలియజేయగా,ఈ విషయం పిఓ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. మరో అధికారి డిడి ని చరవాణిలో సంప్రదించగా పేరూరు విద్యార్థి మరణం సంఘటన వాస్తవమే అని,ఈ ఘటనపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వార్డెన్ సోయం.వినీత్ కుటుంబ సభ్యులకు న్యాయం చేకూరుస్తారని,ఐటీడీఏ సహకారం అండగా ఉంటారని తెలిపారు.కానీ ఈ ఘటన పై ఐటీడీఏ లోని విద్యాశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో ఆ బాలుడు కుటుంబాన్ని పరామర్శించక పోవటం, మనో ధైర్యం కల్పించటం వంటి చర్యలు చేపట్టక పోవటం పై ఐటిడిఏ పై ఆదివాసి సంఘాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి.పాఠశాల విద్యార్థి మృతి పై స్పందించని ఐటిడిఏ అధికారుల వ్యవహార శైలిపై,ఆదివాసి సంఘాలు మండిపడుతున్నాయి.ఆశ్రమ పాఠశాల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తూ,విద్యార్థి మృతికి కారణమైన అధికారులపై జిల్లా కలెక్టర్, మంత్రి సీతక్క ఈ అంశంపై దృష్టి సారించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.







# పథకం సరే.....!

## చెల్లి గవ్వలేనోళ్లు ఇల్లు ఎలా కడతారు?

## నిరుపేదల మా ముందు రూ.లక్ష ఇవ్వండి !

*( పరకాల ప్రభాత వార్త )*

ప్రభుత్వం సదుద్దేశంతోనే ఇందిరమ్మ ఇల్లు పథకం ప్రవేశపెట్టింది. ఎన్నాళ్లుగా ఇబ్బందులు పడుతూ కూడా పెట్టుకున్న డబ్బులతో ఇంటి నిర్మాణం కోసం భూమి కొనుక్కున్నారు. కుటుంబ భారం పెరిగిపోవడం మిగిలేది ఏమీ లేకుండా పోతుంది. పునాది వరకు నిర్మాణం చేసుకున్నట్లయితే రూ. లక్ష బ్యాంక్ అకౌంట్ లో వేస్తామని చెప్పడంతో లబ్ధిదారులు అతా శలయ్యారు. తమ దగ్గర డబ్బులు ఉంటే కనీసం రేకుల షెడ్డు అయినా వేసుకునే వారం కదా ? అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొలుత రూ. లక్ష బ్యాంక్ ఖాతాలో వేసినట్లయితే పనులు ప్రారంభించే అవకాశం ఏర్పడుతుందని లబ్ధిదారులు కోరుతున్నారు. చేతిలో చిల్లి గవ్వ లేని పరిస్థితులు అనుభవిస్తున్న నిరుపేదలు జాగా ఉన్న ఇల్లు కట్టుకోలేకపోతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవసాన దశలో ఇల్లు మంజూరు చేసినప్పటికీ ముందస్తు నిధులు మంజూరు చేయకపోవడంతో అన్యాయానికి గురయ్యారు. లబ్ధిదారులందరూ అప్పులు చేసి కొందరు పునాదుల వరకు నిర్మాణాలు చేసుకున్నారు. ప్రస్తుతం కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పునాదుల వరకు నిర్మాణం చేసుకోవాలనడం సబబు కాదని రాజకీయ అనుభవజ్ఞులు అంటున్నారు. పునాది నుంచి పై కప్పు వరకు నిర్మాణానికి అవసరమైన డబ్బులు నిర్మాణ పనులను చూసి ఖాతాలో వేయాలని అంటున్నారు. అదే కాంట్రాక్టు పద్ధతి ఇండ్లు నిర్మించి ఇచ్చిన పర్వాలేదని అంటున్నారు. ఎందుకంటే కొత్తగా నిర్మించిన సచివాలయ భవనం పెచ్చులూడినట్లుగా కూలిపోయే మళ్లీ నూతన నిర్మాణం వస్తుందని అర్హులు కాని వారు ఎద్దేవా చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం నిరుపేదల పరిస్థితిని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రేవంత్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలి

## బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

*పరకాల ఫిబ్రవరి 16( ప్రభాత వార్త)*



దేశ ప్రధాని నరేంద్ర మోడీని విమర్శించే నైతిక హక్కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని, నరేంద్ర మోడీపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రధాని మోదీని కులపరంగా విమర్శించే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ.. ప్రపంచ దేశాలలో భారత్ కు మంచి గుర్తింపు తెస్తున్న ప్రధాని మోదీని కులం పేరుతో విమర్శించడం సరే సరైంది కాదన్నారు. రాష్ట్రంలో ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే రేవంత్ రెడ్డి నరేంద్ర మోడీపై విమర్శలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. అవినీతి కుంభకోణాలకు తావు లేకుండా, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ, అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందుతున్న ప్రధాని మోదీని చూసి ఓర్వలేకనే రేవంత్ రెడ్డి తన స్థాయికి దిగజారి విమర్శలు చేస్తున్నారని నిరంజన్ ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ కుల ప్రస్తావన ఎప్పుడూ తేలేదని, ఆయన కులం గురించి రేవంత్ రెడ్డికి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ప్రధాని మోదీని విమర్శించడం దేశంలోని మెజార్టీ బీసీలను విమర్శించడమేనన్నారు. బీసీలంతా రేవంత్ రెడ్డి పై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెప్పు పొందడానికే రేవంత్ రెడ్డి దిగజారి ప్రధాని మోదీపై విమర్శలు చేస్తున్నారని, తక్షణమే ప్రధాని మోదీకి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# మహిళల ఫోటోలు మార్ఫింగ్ చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

*కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాత వార్త :*

మహిళల ఫోటోలు మార్కింగ్ చేస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన కామేపల్లి మండలం ముద్దులపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. గద్దె బోయిన హరీష్ గత కొంతకాలంగా ఫేస్ బుక్ లో మహిళల ఫోటోలు మార్కింగ్ చేసి కుటుంబ పరంగా ఇబ్బందులు ఉన్నాయని చెబుతూ తగిన సహాయం చేయాలని ఫేస్ బుక్ ఫేక్ ఎకౌంట్ ద్వారా మెసేజ్ లు పెడుతూ మోసం చేస్తున్నాడని అదే గ్రామానికి చెందిన వ్యక్తి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో హరీష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు.

# మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే

*పరకాల ఫిబ్రవరి 16 (ప్రభాత వార్త,)*



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కూమార్ పిలుపు మేరకు పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి హన్మకొండలోని ఆయన నివాసంలో వృక్షారన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు. గడిచిన పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ పాలనలో చాలా నష్టానికి గురైందని అన్నారు. కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం పరకాల నియోజకవర్గంలోని అన్నిమండల కేంద్రాలలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలని, సాధ్యమైనంత వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# శైలో బంకర్ సమస్య పరిష్కరిస్తాం బాధితులకు హామీ ఇచ్చిన మంత్రి తుమ్మల....

*సత్తుపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ సమీపంలో సింగరేణిసంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన శైలో బంకర్ ప్రభావం మూలంగా ప్రతిరోజు రైలుకి బొగ్గు లోడింగ్ సమయంలో దుమ్ము దూళి వల్ల ఆరోగ్యాల దెబ్బతింటున్నాయని గత వారం రోజుల నుంచి రిలే నిరాహార దీక్షల చేస్తున్నఅంబేద్కర్ నగర్ కాలనీ, బీసీ కాలనీ వాసులకు రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖల మంత్రి తుమ్మ నాగేశ్వరరావు న్యాయం చేస్తామని బాధితులకుహామీ ఇచ్చారు. దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆదివారం పై కాలనీలకు చెందిన బాధితులు ఆదివారం కలుసుకొని బొగ్గు లోడింగ్ సమయంలో పడుతున్న దుమ్ము ధూళి వల్ల జరుగుతున్న నష్టంతమ బాధలను మంత్రి తుమ్మలకు వివరించటం జరిగింది. బాధితుల ఇబ్బందులను సావధానంగా విన్న మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడు అమల్లో ఉన్న దృష్ట్యా, ఇది పూర్తి అవగానే మీ యొక్క సమస్యలను పరిష్కరించడానికి సింగరేణి సీఎం డి బలరాం నాయక్ ను నేరుగా ఇక్కడకు తీసుకువచ్చి మీరు పడే బాధలను వారికి వివరిస్తే వారు మీకు ఏమి చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది అనేది ఒక స్పష్టత వస్తుందని మంత్రి తుమ్మల బాధితులకు చెప్పడం జరిగింది. వీరంతా శైలు బంకర్ ఇక్కడి నుంచి తీసేయాలని మంత్రికి వివరించటంతో, బంకర తీయటం అనేది జరగదు కాకపోతే ప్రత్యామ్నాయంగా మీకు ఏమి చేయాలనేది సింగరేణి సంస్థ, ప్రభుత్వం ఆలోచిస్తుందని ఈ ఎన్నికల కోడ్ అయిందాకా ఓపిక పట్టండని మంత్రి తుమ్మల పై కాలనీ వాసులకు చెప్పడం జరిగింది. ఈ శైలో బంకరు సమస్య విషయం గురించి మంత్రి తుమ్మలజోక్యం చేసుకోవడంతో దీని ద్వారా ఇబ్బందులు పడుతున్న బాధితులకు న్యాయం జరిగే రోజులుదగ్గర్లోనే ఉన్నాయని వేచి చూద్దాం.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..

## ఒకరి పరిస్థితి విషమం, మరొకరికి తీవ్ర గాయాలు

*మధిర ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



ఎదురుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో డివైడర్ను ఢీకొన్న సంఘటనలో ఒక యువకుడు మృతి చెందగా ఒకని పరిస్థితి విషమంగా ఉండగా. మరొకరు గాయాలపాలైన సంఘటన శనివారం రాత్రి పట్టణంలోని శాంతి థియేటర్ వద్ద జరిగింది. పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ఈ ప్రమాదం బారిన పడినట్లు స్థానికులు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే తీవ్ర గాయాలు పాలైన ముగ్గురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన నాగ సాయి (18) మృతి చెందగా, మరో యువకుడు గౌస్ పాషా(17) కోమాలోకి వెళ్లినట్లు తెలిసింది. మరో యువకుడు అశోక్(18) యువకుడికి కాలు చేయి విరిగిపోగా, ఖమ్మంలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ప్రమాదం లో మృతి చెందిన గాయపడిన యువకుల కుటుంబాలు నిరుపేద కుటుంబాలు. తల్లిదండ్రులు కూలినాళ్ళు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అప్పటివరకు తమ ఎదుట తిరిగిన ముగ్గురు పిల్లలు ప్రమాద బారిన పడి ఒకరు మరణించి, మరొకరు మృత్యువుతో పోరాడుతుండడం, మరొకరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతుండడం తో ఆయా కుటుంబాల్లో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. పట్టణంలోని బంజారా కాలనీ, ముస్లిం కాలనీకి చెందిన ఈ ముగ్గురు ప్రాణ స్నేహితులు కావడం గమనార్హం. ప్రమాద సంఘటన జరిగిన తర్వాత కేసు నమోదు చేసుకుని సంఘటన స్థలాన్ని చేరుకొని పంచనామ నిర్వహించి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పట్టణ ఎస్ఐ సంధ్య తెలిపారు. ఇదిలా ఉండగా మృతి చెందిన యువకుడు నాగ సాయి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. పెద్ద ఎత్తున యువకులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కన్నీటి వీడుకోలు పలికారు. ముగ్గురు యువకులు రోడ్డు ప్రమాదంకు గురైన సంఘటన తో పట్టణంలో ట్రాఫిక్ పరిస్థితుల లోపాన్ని వేలెత్తి చూపెట్టడం జరిగిందని, పోలీస్ శాఖ అస్తవ్యస్తంగా మారిన ట్రాఫిక్ విషయంలో ఎన్ని ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదన్న విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్న క్రమంలో కేవలం రోడ్డుపై ఆక్రమణలు నియంత్రణ లేని, వాహనాల చట్టంపై అవగాహన లేని నిబంధనలను పాటించని వారి తప్పిదం వల్ల ముగ్గురు యువకులు ప్రమాద బారిన పడ్డారని పెద్ద ఎత్తున ప్రజలు పోలీస్ శాఖ పై విమర్శలు చేయడం కనిపించింది.

# టీటీఎఫ్ కృషి ఫలితంగానే 2008 డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

*కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*



డీఎస్సీ 2008 అభ్యర్థులకు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన్నట్లు టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోత్ ఈరు, బానోత్ రాములు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్, ఖమ్మం అధ్యక్షులు మంగ్య నాయక్, రాష్ట్ర నాయకు లు లింగా నాయక్, శ్యామ్‌లాల్, సీతారామ్, రవి, బాబులాల్ పాల్గొన్నారు.

# కరాటేలో సత్తా చాటిన విద్యార్థినీలు

*కొనరావుపేట, ప్రభాతవార్త.*

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట జడ్పిహెచ్ఎస్ విద్యార్థినీలు సత్తా చాటారు. అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను సాధించారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర స్థాయి ఆల్ స్టైల్ కరాటే, కుంగ్ ఫూ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో బావుసాయిపేట జడ్పిహెచ్ఎస్ విద్యార్థినీలు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ముగిసిన సీఓఈ ఎంట్రన్స్ పరీక్ష

*కాటారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళశాలలో కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. సెంటర్ మొత్తం 320విద్యార్థులకు కేటాయించగా 295మంది విద్యార్థులు హజరు కాగా, 25మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరిండెంట్/జయశంకర్ భూపాలపల్లి జిల్లా గిరిజన గురుకులాల డిసీఓ/ప్రిన్సిపాల్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మాధవి వైస్ ప్రిన్సిపాల్, అబ్జర్వర్ ఎన్.నాగమణి బాలికల కళశాల ప్రిన్సిపాల్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు పరీక్ష అనంతరం కళశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాలన, డిప్యూటీ వార్డెన్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గురుకులాల డిసిఓ/ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, డిప్యూటీ వార్డెన్ ఎన్.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి తుమ్మల

*తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

సొసైటీ చైర్మన్ల పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడగించడం కోసం కృషిచేసిన వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సొసైటీ చైర్మన్లు ఘనంగా సన్మానించారు. ఆదివారం తుమ్మల నాగేశ్వరరావు స్వగ్రామమైన గండుగులపల్లిలో గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, కలకొడిమ సొసైటి చైర్మన్ దిరిశాల నరసింహారావు ఆధ్వర్యంలో చైర్మన్లు తుమ్మలను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తూము వీరభద్రరావు మాట్లాడుతూ రైతు బాంధవుడిగా పేరున్న తుమ్మలను ఇటీవల చైర్మన్లు కలిసి ఫిబ్రవరి 17తో సొసైటీ చైర్మన్ల పదవీ కాలం ముగియనుందని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సొసైట చైర్మన్ల పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగించాలని కోరిన నేపథ్యంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్ళి పాలకవర్గాల పదవీ కాలాన్నీ పెంచడానికి చేసిన కృషి ఫలించిందని, ఈ సందర్భంగా తుమ్మలను అభినందించారు.

## మిరప రైతుల ధర్నాను జయప్రదం చేయండి

*తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

ఈ నెల 18వ తేదీన ఖమ్మం గ్రైండ్ మార్కెట్ వద్ద జరిగే మిరప రైతుల ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ కోరారు. ఆదివారం స్థానిక సిపిఎం ఆఫీస్‌లో రాజబోయిన సైదులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిపిఎం మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిరప రైతులు అనేక చీడ పీడలకు వ్యయ ప్రయాసలకోర్చి, ప్రకృతి వైపరీత్యాలకు ఎదుర్కొని పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యతలు చేసుకుంటున్నారని, ఖమ్మం జిల్లాలో ఇప్పటికే ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అనేక మంది అప్పుల బాధ తట్టుకోలేక మానసిక ఒత్తిడికి గురై గుండెపోటుతో మృతిచెందుతున్నారని అన్నారు. మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పార్టీ శ్రేణులు అందరూ కృషిచేయాలని, మిరప రైతులకు మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి దాతలు లక్ష, 25, వేలు విరాళాలు...

*సత్తుపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

సత్తుపల్లి పట్టణంలోని ద్వారక పూరి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సమయం దగ్గర పడుతున్న కొలది ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వస్తూ ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ సభ్యులు లకు అందిస్తున్నారు. దీనిలో భాగంగా దాతలు ఆదివారం దాదాపు లక్ష 25, వేలుమేర ఆలయ కమిటీ సభ్యులకు అందజేసి స్వామి వారి మీద ఉన్న తమ భక్తిని నిరూపించు కున్నారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన హరివిల్లు కలర్ ల్యాబ్స్ దాసరి సత్యనారాయణ భార్య పద్మ, వెంకటరమణ, బాలాజీ ల తల్లిదండ్రులు దాసరి అయోధ్య రామయ్య నారాయణమ్మ జ్ఞాపకార్థం 58, వేల 116 లు ఆలయ కమిటీ బాధ్యులకు అందజేయడం జరిగింది. వీరితోపాటు నరెడ్ల కృష్ణారెడ్డి భార్య నాగరత్నమ్మ కేశవరెడ్డి భార్య ప్రమీల రాణి లు ముందుకు వచ్చి రూ25 వేల



116 లువిరాళంగా అందించారు. చింతలపూడి వాస్తవ్యులు మాకరాజు వెంకట పూర్ణచంద్ర రాజు భార్య సుబ్బలక్ష్మి అల్లుడు మనీ భాస్కరరాజు కుమార్తె డింపుల్ నందిని జయ వెంకట శివరామరాజు లు రూ11,116 లు విరాళంగా అందించారు. కంకటి వెంకటేశ్వరరావు భార్య స్వరూప లు11,116 రాసినప్పటికీ ఈరోజు 5,116 రూపాయలు మాత్రము ఆలయ సభ్యులకు అందజేయడం జరిగింది. జలధాని సూర్యనారాయణ భార్య రామలక్ష్మి ప్రతాప్ భార్య నాగలక్ష్మి లు 10,116 రూపాయలు విరాళంగా అందించారు. రాఘవాపురం వాస్తవ్యులు అచ్చన వెంకట అప్పారావు భార్య లక్ష్మీనరసమ్మ 5,116 రూపాయలు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయం లో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ చెందిన వల్లాల రాజేందర్ భార్య స్వాతి 5,116 రూపాయలు ఆలయ కమిటీ బాధ్యులకు విరాళంగా అందజేయడం జరిగింది. స్వామి ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చిన పై దాతలు కుటుంబాలను వెంకటేశ్వర స్వామి చల్లంగా చూడాలని ఆలయ కమిటీ బాధ్యులు కోరుతున్నారు. కమిటీ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ, విగ్రహ ప్రతిష్ట చైర్మన్ వందనపు సత్యనారాయణ గ్యాస్ ఆలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ లు ముందుకొచ్చి విరాళాలు అందించిన పై దాతలకు శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



*తల్లాడ, ఫిబ్రవరి 16,*

మండల పరిధిలోని బిల్లుపాడు, బాలపేట, మిట్టపల్లి, తల్లాడ గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు కిషోర్,అడపా అనిల్‌చౌదరి పంపిణీ చేశారు. ఆదివారం ఎమ్మెల్యే రాగమయి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైన లబ్దిదారుల వద్దకు వెళ్ళి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారాల అజయ్, షేక్ జమాల్, సామినేని రామప్పారావు, జక్కంపూడి రమేష్,నాగుల్‌మీరా పాల్గొన్నారు.

## ఇంట్లో చోరీ... లక్ష ఎత్తుకెళ్లిన దొం గ ఇంటిని పరిశీలించిన పోలీసులు



*సత్తుపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

పట్టపగలు ఇంట్లో ఎవరూ లేనిది చూసి ఇంట్లో ఉన్న లక్షా తొమ్మిది వేల 500 రూపాయలు నగదును గుర్తుతెలియని వ్యక్తి దొంగలించికెళ్లిన సంఘటన మం డల పరిధి లోని కిష్టారం అంబే ద్కర్ కాల నీలో ఆదివారం జరి గింది. బాధితుడు పాగా వెంకటేశ్వరరావు ఆదివారం పోలీసులకు ఫిర్యాదుచేయడం జరిగింది. తనకున్న మూడు ఎకరాలు పొలం అభివృద్ధి చేసుకోవడానికి 99,500 రూపాయలు సొసైటీలో లోను తీసుకోగా, వీటితోపాటు మరో 10 వేల రూపాయలు మొత్తం 1,09,500 రూపాయలు నగదును బీరువాలో లాకర్లో పెట్టి శనివారం సింగరేణి లో వెంకటేశ్వరావు డ్యూటీ కి వెళ్ళటం జరిగింది. సైలో బంకర్ వల్లఇబ్బందులు గురవుతున్నా మని గ్రామస్తులు నిరాహార దీక్ష చేస్తున్న శిబిరం వద్దకు భార్యా పిల్లలు వెళ్లడంతో ఇదే అదునుగా భావించిన దొంగ పట్టపగలే ఇంట్లోకి కెళ్ళి బీరువా లాకర్ పగలగొట్టి అందులోని 1,09,500 రూపాయలునగదు దోసుకెళ్లాడు. ఆదివారం ఉదయం డబ్బులు అవసరం ఉండి భార్య బీరువా తెరవటానికి వెళ్లి చూడగా లాకర పగలగొట్టి అందులో ఉన్న డబ్బులు మొత్తం ఎత్తుకెళ్లినట్టు కనిపించింది. ఈ విషయాన్ని పోలీసులకు బాధితులు పి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేయడంతో ఎస్సై రఘు సిబ్బందితో వచ్చి దొంగతనం జరిగిన గృహాన్ని బీరువాని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి తుమ్మలను సన్మానించిన సొసైటీ చైర్మన్లు

*కల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీ చైర్మన్ల పదవీకాలం ఆరు నెలల వరకు పొడగించారని, వాస్తవానికి చైర్మన్ల పదవీకాలం నేటితో ముగియనున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరలా తిరిగి చైర్మన్లకు ఆరు నెలలపాట పగ్గాలు అప్పగించినట్లు మంత్రి తుమ్మల తన నివాస గృహం దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లిలో తెలిపారు. ఆదివారం ఉదయం వెళ్ళి మంత్రి తుమ్మలను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటి చైర్మన్లు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, బోబోలు లక్ష్మణరావు, నర్వనేని పెద్ద అంజయ్య, చావా వెంకటేశ్వరరావు, దిరిశాల నరసింహారావు, తుమ్మల అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డిని పరామర్శించిన నాయకులు

*తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గుల కృష్ణారెడ్డిని ఆదివారం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బండి బాలశౌరి, జమాల్, బుచ్చిబాబు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# అప్పుడు వేరు.... ఇప్పుడు వేరు.

**మీది మాది అందరిది నాడు !**

**నేడు ఫ్రెండ్లీ పోలీస్ చర్యలే శూన్యం...**

**వైట్ కాలర్ లకే ప్రాధాన్యం ఫిర్యాదు చేయాలంటే భయం**

*(పరకాల ప్రభాత వార్త )*

మేడి పండు చూడు మేలిమై ఉండు... పొట్ట విప్పి చూడు పురుగులుండు. అన్న వేమన శతకంలోని పద్యం లా ఎక్కడ వ్యవస్థ కొనసాగుతోంది. నాటి నుంచి నేటి వరకు అదే రీతిని, తీరును పాటిస్తోంది ఆ శాఖ. పేర్లు మారిన అదేవిధంగా పాటిస్తున్నాయి. అప్పట్లో ఠాణాలో ఉండే నినాదం ఈ స్టేషన్ మీది మాది మన అందరిదీ అని. నక్సలిజం తెలంగాణ ప్రాంతంలో వేళ్ళూ డుకుంటున్న 1980 దశకంలో పోలీస్ వ్యవస్థ తీరు మారింది. వారి దృష్టిలో అందరూ నక్సలైట్లే అన్న విధంగా చూసే వారు. ఆ సమయంలో ప్రజల పట్ల అన్యాయంగా వ్యవహరిస్తున్న పలువ ్రరని మొదట పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించడం జరిగేది. రాడికల్స్, నక్సలైట్ల కు సహకరిస్తున్నారనే నెపంతో నిర్బంధంలోకి తీసుకోవడం జరిగేది. ఆ సందర్భంగా పలువురు పోలీసులను హెచ్చరించి హత మార్చిన ఉదంతాలు ఉన్నాయి. రాజకీయ నాయకుల ఆస్తులను ధ్వంసం, దగ్ధం చేయడం లాంటి సంఘటనలు జరిగాయి. భూస్వాముల భూముల్లో పండిన పంటను, ధాన్యాలను పేదలకు పంచిన సందర్భాలు పరకాల ప్రాంతంలో చోటు చేసుకున్నాయి. ఆ సమయంలో రౌడీలు, గుండాలు రోడ్డు ఎక్కడానికి జడుచుకునేవారు. ఎందుకంటే అలాంటి వారిని నక్సలైట్లు పరకాల ప్రాంతంలో చంపివేశారు. ఫ్రెండ్లీ పోలీస్ అనడంతో అలాంటి వారంతా వైట్ కాలర్ లుగా ఆవిర్భవించారు. బాధితులేవరైనా ఫిర్యాదు చేస్తే ఇక్కడ జరిగే పని కాదని, బయట పెద్ద మనుషులతో పంచాయతీ చేసుకొండని ఉచిత సలహా ఇచ్చేస్తున్నారు. వాళ్ళ మాత్రం డ్రంకెన్ డ్రైవ్, వాహనాల తనిఖీ అంటూ నామమాత్రపు విధులు వెరుపుతూ వేతనాలు తీసుకుంటున్నారని ప్రజలు, బాధితులు ఆరోపిస్తున్నారు. అనునిత్యం వాహనాలతో రద్దీగా ఉండే పరకాల రహదారులపై రద్దీ నివారణకు ట్రాఫిక్ కానిస్టేబుల్ లను నియమించిన దాఖలాలు లేవు. ప్రధాన రహదారుల మీదనే తోపుడు బండ్లు పెట్టి విక్రయాలు జరుపుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల జనం విమర్శిస్తున్నారు. యూనిఫాం వేసుకుని ఫైర్ సిబ్బందిలా గడపటానికి పరిమితమై పోయారు వారు.

# ఇంధన పొదుపు దేశ అభివృద్ధికి మైలురాయి

**ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ గౌలికార్ మాధవరావు**

*ఫిబ్రవరి 16, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఇందన పొదుపు పక్షోత్సవాల సందర్భంగా శనివారం ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో డ్రైవర్లకు ఇంధన పొదుపు పై అవగాహన తరగతులను ఆర్టీసీ డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) జి.మాధవరావు ప్రారంభించారు. ఇంధన పొదుపు దేశ అభివృద్ధికి మైలురాయని ప్రతి ఒక్క ఆర్టీసీ డ్రైవర్ ఇంధ్నన పొదుపు చేసి దేశ అభివృద్ధికి మరియు ఆర్టీసీ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. శనివారం వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో వారికి ప్రత్యేక తరగతులు ద్వారా ఇంధన పొదుపుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా బీఎస్ 6 వాహనాలపై అత్యధిక ఇంధన పొదుపు తీసుకురావాలని అన్నారు. ఈ రీజియన్ లో బిఎస్ 6 వాహనాలపై 10 మంది ఇంధన పొదుపు ఆణిముత్యాలు ఉన్నారని, వారు 1) ఎండి పీర్ మహమ్మద్, స్టాఫ్ నెంబర్ 653084, వరంగల్ వన్ డిపో, సూపర్ లగ్జరీ బస్సు అత్యధిక కే ఎం పి ఎల్ 6.16, 2) వి. మహేందర్, 651944, వరంగల్ వన్ డిపో కేఎంపిఎల్ 5.09, రాజధాని బస్సు 3) పి యాదయ్య 651294, వరంగల్ టు డిపో కేఎంపిఎల్ 5.80, సూపర్ లగ్జరీ బస్సు 4) ఎం కుమారస్వామి 653593, భూపాలపల్లి డిపో కేఎంపిఎల్ 6.02, సూపర్ లగ్జరీ బస్సు 5) బి కుమారస్వామి, 653487, హనుమకొండ డిపో కేఎంపిఎల్ 5.84, సూపర్ లగ్జరీ బస్సు 6) ఎం యు రెడ్డి 214905, జనగాం డిపో కేఎంపిఎల్ 5.94, ఎక్స్ప్రెస్ బస్సు 7) బి సుధాకర్, 652870, మహబూబాబాద్ డిపో కేఎంపిఎల్ 6.44, ఎక్స్ప్రెస్ బస్సు, 8) కే. రామచంద్ర 653025, నర్సంపేట డిపో కేఎంపిఎల్ 5.97, ఎక్స్ప్రెస్ బస్సు 9) ఎస్ కె వై అలీ 652548, పరకాల డిపో కేఎంపిఎల్ 5.83, ఎక్స్ప్రెస్ బస్సు 10) ఎం వెంకన్న 652435, తొర్రూరు డిపో కె ఎం పి ఎల్ 5.97, ఎక్స్ప్రెస్ బస్సు ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపు చేసి ఆర్టీసీ అభివృద్ధికి పాటుపడాలని తద్వారా దేశ అభివృద్ధి కి మైలురాయిగా ఉంటుందని మాధవరావు అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ లోని తొమ్మిది డిపోల నుండి 30 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.



# మురికివాడలు లేని సుందర నగరమే నా ధ్యేయం

**ప్రజల వద్దకే వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తా**

**ప్రజలకు సుభిక్ష,సూపరిపాలన దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది**

**పార్టీ పునర్నిర్మాణంలో అందరు పునర్ అంకితమై పని చేయాలి**

**4వ డివిజన్ క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే నాయిని**

*ఫిబ్రవరి 16, ప్రభాతవార్త బాలసముద్రం :*

రెండో అతిపెద్ద రాజధానిగా ఉన్న హనుమకొండ, వరంగల్, ఖాజీపేట నగరాన్ని మురికి వాడలు లేకుండా చేయడమే ప్రధాన ధ్యేయం అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 4వ డివిజన్ పెద్దమ్మగడ్డ, జ్యోతి బసు కాలనీ, యాదవ నగర్ కాలనీలలో విసతృ పర్యటన చేశారు. ఆయా కాలనీలలో పర్యటిస్తూ ప్రజలని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాన సమస్యలకు శాశ్వత మార్గాలను ఏర్పాటు చేస్తామని తెలిపిన ఎమ్మెల్యే నాయిని. ప్రతి వార్డులో స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల వద్ద పాలన కొనసాగిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సుభిక్ష సుపరిపాలన అందించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి , మంత్రివర్గం సహచర ఎమ్మెల్యేలందరం పనిచేస్తున్నామని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ పథకాల అమలులో భేద తారతమ్యాలు లేకుండా ముందుకు వెళ్తున్నామని, పరిపాలనపరమైన సలహాలు ఇవ్వాల్సిన ప్రతిపక్షాలు నిత్యం ప్రజలను తప్పుదోవ పట్టించే పనిలో నిమగ్నమై ఉందని ఎద్దేవా చేశారు. నాలుగో డివిజన్ పరిధిలో ఉన్న అంతర్గత రోడ్ల నిర్మాణమైన, సైడ్ డ్రైన్ ల నిర్మాణమైన, మంచినీటి మరియు విద్యుత్ సుందరి కరణ పనులన్నింటినీ దశలవారీగా చేసి ప్రతి డివిజన్ నీ మోడల్ డివిజన్ గా అభివృద్ధి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మానంలో కూడా నాయకులు కార్యకర్తలు సమన్వయంలోపం లేకుండా చూసుకుంటూ, అంకితభావంతో పనిచేయాలని కొత్త,పాత బేధాలు లేకుండా ముందుకు వెళ్లాలని హితవు పలికారు. వార్డులో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను తుచా తప్పకుండ క్షేత్ర స్థాయిలో ఆచరకు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియార్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్, కుమార్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, నాయకులు తోట రమేష్, మొహమ్మద్ గౌస్, సోషల్ మీడియా మహేష్, శివ, తేజ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.






# జాతర చుట్టూ అన్ని రెండు లైన్ల రోడ్డు పక్క ప్రణాళికతో సకల సౌకర్యాలు

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

*పరకాల ఫిబ్రవరి 16( ప్రభాత వార్త )*

సమ్మక్క జన్మస్థానమైన అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరను విశాలమైన రోడ్లతో అద్భుతంగా అభివృద్ధి చేస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూర్ మండలం అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ వనదేవతల దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పూజారుల బృందం ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సమ్మక్క సారలమ్మ, జంపయ్య, పగిడిద్దరాజు కు ప్రత్యేక పూజలను నిర్వహించారు. జాతర పరిసరాలు పరిశీలించి మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ జాతర చైర్మన్ బొరిగం స్వామి లను వివరాలడిగి తెలుసుకున్నారు.జాతర ప్రాంగణం చుట్టూ విశాలంగా లేకపోవడం వల్ల ట్రాఫిక్ జామ్ అవుతుందని భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. జాతర సమయంలో పంట పొలాలు వేయడం వల్ల ఇతర రాష్ట్రాలు ఇతర జిల్లాలు, దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు విడిది చేసేందుకు స్థలము లేక ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్యేకు వివరించారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి లో వచ్చే ప్రధాన జాతర వరకే ఇప్పటి నుండే పక్కా ప్రణాళికతో జాతర ప్రాంగణం చుట్టూ విశాలమైన రోడ్లతో పాటు లింగమడుగు పల్లె నుండి జాతర వరకు రెండు కోట్ల 65 లక్షలతో డబుల్ బీటీ రోడ్ వేయిస్తామన్నారు. ముసాలపల్లి నుండి జాతర వరకు ఒక కోటి 90 లక్షలతో డబుల్ బీటీ రోడ్డు వేయిస్తానన్నారు. జాతరకు చుట్టూ రెండు కిలోమీటర్ల వరకు పంటలు వేయకుండా ముందస్తు చర్యలు తీసుకొని జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. లక్షలాది మంది వచ్చి వనదేవతను దర్శించుకునే జాతరను అద్భుతంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. పర్యాటక కేంద్రం చేస్తానన్న మాజీ ఎమ్మెల్యే చేయకుండానే పోయారని జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానన్నారు. సుదీర్ఘ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వనదేవతలు దర్శించుకుని పిల్లాపాపలతో సంతోషంగా వెళ్లే విధంగా సౌకర్యాలు కల్పించి భక్తుల మన్న నలు పొందడమే మా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు,మాజీ మార్కెట్ చైర్మన్ బొరిగం స్వామి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, మాజీ సర్పంచ్లు పర్వతగిరి రాజు, కంచ రవికుమార్, రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎనకతల రవీందర్, ముద్దం కృష్ణంరాజు, అలువాల రవి, పూజారి ధర్మేందర్, చిలువేరు బిక్షపతి, మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, మండల యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

**ఈ నెల 28 వరకు సమాచార నమోదుకు అవకాశం**

**ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

*పరకాల ఫిబ్రవరి 16 (ప్రభాత వార్త )*

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర ఇంటింటి సర్వే లో ఇప్పటివరకు నమోదు చేసుకొని వారు ప్రజా పాలన కేంద్రాల్లో సమాచారం అందజేయాలని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో తాళం వేసి ఉన్న ఇళ్లు,ఆసక్తి లేకపోవడం తదితర కారణాల వల్ల సామాజిక, ఆర్థిక,విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల గణన ఇంటింటి సర్వే లిస్ట్‌లో ఉండి సర్వే చేయని కుటుంబాలకు ఫిబ్రవరి 16 నుంచి 28 ఫిబ్రవరి వరకు మరో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇందుకోసం టోల్‌ఫ్రీ నంబర్ 04021111111 కు ఈ నెంబర్ కు ఉ.9 నుండి సా.5 గం. ల మధ్య కాల్ చేసి సమాచారం అందజేయవచ్చునని, లేదా ఆన్‌లైన్ ఫారమ్ డౌన్‌లోడ్: సర్వే ఫారమ్‌ను ప్రభుత్వ వెబ్సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని,నింపి సంతకం చేసిన తర్వాత, ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రంలో సమర్పించవచ్చని ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు.

# వెంకటాపూర్ లో మూడేళ్లయిన ముందుకు సాగని రోడ్డు పనులు

**అసంపూర్తి పనులతో ప్రజల అవస్థలు**

**పనులు వెంటనే పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశం**

**ఈవో ఏటి ఆలస్యంతో పనులకు ముందుకు సాగడం లేదు**

**పి ఆర్ ఏ ఈ పూర్ణచందర్**

**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయి. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మండలంలోని నర్సాపూర్ నుండి రాజేశ్వర్ రావు పల్లి జూబ్లీ నగర్ లింకు రోడ్డుకు రూపాయలు 2 కోట్లు నిధులు మంజూరు జరిగాయి. నర్సాపూర్ నుండి పాలంపేట వరకు రూపాయలు 2 కోట్లు రోడ్డు పనులకు మంజూరు చేశారు. పాలంపేట నుండి లక్ష్మీదేవి పేట వరకు రూపాయలు కోటి 30 లక్షలతో రోడ్డు పనులకు నిధులు కేటాయించారు. అలాగే నల్ల కాలువ నుండి నల్లగుంట గ్రామం వరకు 90 లక్షలు నిధులు మంజూరు చేశారు. నిధులు మంజూరు కాగా కాంట్రాక్టర్ టెండర్ వరకు అగ్రిమెంటు పూర్తి అయింది. ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయి. పనులు కొంతవరకు ప్రారంభించిన సదరు కాంట్రాక్టర్ పనులను అసంపూర్తిగా వదిలి వేయడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు లక్ష్మీదేవి పేట నుండి పాలంపేటకు వెళ్లే రోడ్డు కంకర పోసి వదిలి వేయడంతో వాహనాలు అదుపుతప్పి ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాగే నల్ల గుంట, నర్సాపూర్,



జూబ్లీనగర్, రాజేశ్వరరావు పల్లె, పాలంపేట, లక్ష్మీదేవి పేట రోడ్ల పరిస్థితి కూడా ఇబ్బందికరంగానే ఉంది. రోడ్డుకు సైడ్లు కట్ చేసి కంకర పోసి రోలింగ్ చేయకుండానే వదిలివేశారు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు రావడం ఎన్నికల కోడ్ సందర్భంగా పనులను కాంట్రాక్టర్ చేయకుండానే వదిలివేశాడు. తిరిగి పనులు ప్రారంభించా లనుకుంటే అగ్రిమెంట్ కాలం చెల్లడంతో ఈవో ఏటి కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. అయితే గత మూడు సంవత్సరాల నుండి ఆయా గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై మంత్రి సీతక్క దృష్టి పెట్టి అధికారులను వాటి కాంట్రాక్టర్లను పనులను వేగవంతంగా పూర్తి చేసే ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ఈవో ఏటి కారణంగా పనులు ఆలస్యం**

వెంకటాపూర్ పిఆర్ఏఈ పూర్ణచందర్ వెంకటాపూర్ మండలంలో పంచాయతీరాజ్ కు సంబంధించిన రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు శాఖ పరంగా చర్యలు తీసుకుంటున్నామని పి ఆర్ ఏ పూర్ణచందర్ తెలిపారు. ఈ పనులపై మంత్రి సీతక్క సైతం సంబంధిత కాంట్రాక్టర్ను అధికారు లను ఆదేశించారని అన్నారు. అయితే ఆలస్యం అయినా కారణంగా అగ్రిమెంట్ కాలం చెల్లిందని దీనితో తిరిగి అగ్రిమెంట్ చేసుకోవడం కోసము ఈవో ఏటి రావడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈవో ఏటి రాగానే సదర్ కాంట్రాక్టర్ చేత పనులు ప్రారంభించి, వెంటనే పూర్తి చేసి ప్రజలకు సౌకర్యం కల్పిస్తామని ఆయన ప్రభాతవార్తకు వివరించారు.

# ఆదర్శం అప్పని (వి)జయదేవ్

**ములుగు జిల్లాలో సైన్స్ టెక్నాలజీని పెంపొందిస్తున్న జిల్లా సైన్స్ అధికారి**

**జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్ లో ములుగు జిల్లా విద్యార్థుల ప్రభంజనం**

**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** సైన్స్ విజ్ఞానం పట్ల విద్యార్థులను నిష్ణాతులను చేయడంలో ములుగు జిల్లా సైన్స్ అధికారి కృతార్థులయ్యారు. ములుగు జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను విద్యార్థుల్లో సైన్స్ విజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తూ విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో ఆ అధికారి తనకు తానే సాటిగా ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని విద్యార్థులు గైడ్ టీచర్ల సహకారంతో ప్రాజెక్టులు తయారు చేస్తూ సైన్స్ ఫెయిర్ ల లో పాల్గొంటూ రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి అవార్డులు కైవసం చేసుకుంటున్నారు. ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పానిని ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారుల ప్రోత్సాహంతో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గైడ్ సైన్స్ టీచర్ల సహకారంతో విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు తయారు చేస్తూ పోటీలలో పాల్గొంటూ తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. ఒకప్పుడు కేవలం మండల జిల్లా స్థాయికి పరిమితమైన ములుగు జిల్లా కీర్తి



నేడు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో పాల్గొని అవార్డులు గెల్పొందుతూ గుర్తింపు తీసుకువచ్చారు. ఆయన తన వృత్తినిబద్ధతతో చేపడుతున్న పలు సైన్సు కార్య క్రమాల ను విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు జిల్లా అధికారులు అభినందిస్తున్నారు. కేవలం సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ మాత్రమే కాకుండా జిల్లా వ్యాప్తంగా నేషనల్ గ్రీన్ కాప్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి కార్య క్రమాలను శక్తి వంచన లేకుండా నిర్వహిస్తూ విద్యార్థులకు ప్రతి కార్యక్రమంలోపల పాల్గొనే విధంగా స్ఫూర్తిని నింపడంలో తనదైన శైలిని చూపిస్తున్నారు. అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో మురళినివిరాన్మెంట్ డే కాంపిటీషన్స్ నిర్వహించారు, 200 మంది విద్యార్థులచే ఎల్ఈడి ట్యూబ్ లైట్ల తయారీ వర్క్ షాప్ ను నిర్వహించారు, వేస్ట్ టు వెల్త్ అనే కార్యక్రమం కింద వ్యర్థ పదార్థాల నుంచి ఉపయోగకరమైన, అలంకరణ తదితర వస్తువుల పోటీని కూడా నిర్వ హించారు ఈ కార్యక్రమాలలో విద్యార్థులు సంతోషకరంగా పాల్గొనమే కాక ఇలాంటి కార్య క్రమాలు మళ్లీ ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూసే విధంగా కార్యక్రమాలను నిర్వహించడంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ యొక్క పాత్ర ఎంతో ఉందని చెప్పవచ్చు. జిల్లా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు నేషనల్ గ్రీన్ కాప్స్ ఆధ్వర్యంలో విద్యార్థులచే మట్టి గణపతుల తయారీ ఎకో ఫ్రెండ్లీ దీపావళి ఎకో ఫ్రెండ్లీ రాఖీ వంటి తదితర ఉపయుక్తమైన కార్యక్రమాలను విద్యార్థులచే చేపించడంలో తనకు తానే సాటి అని నిరూపించు కున్నారు. తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్లో మన జిల్లా నుండి జాతీయస్థాయికి వెళ్లినటువంటి పాఠశాల రోజా మిస్ట్కా కాన్వెంట్ స్కూల్, మంగపేట విద్యార్థులు తలారి త్రినిధి బృందం వారు తయారు చేసిన స్మార్ట్ డెస్క్ ఫర్ ప్రీ ప్రైమరీ స్టూడెంట్స్ ప్రాజెక్టు అంతర్జాతీయ ప్రతినిధుల ప్రశంసలు అందుకొని ఇన్నొవేషన్స్ 101 2022 జాబితాలో నిలిచింది. ఇది మన ములుగు కు గర్వకారణమని పలువురు పేర్కొంటున్నారు.

# విద్యార్థి మృతి పట్ల నిర్లక్ష్యం వహించిన పేరూరు ఆశ్రమ పాఠశాల వార్డెన్ మరియు హెచ్ఎం ను వెంటనే సస్పెండ్ చేయాలి

**విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కమిటీ డిమాండ్**

**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** విద్యార్థి మృతికి కారణమైన ఆశ్రమ పాఠశాల వార్డెన్ విధుల నుంచి తొలగించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమార్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి మృతికి కారణమైన వార్డెన్ మరియు ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు విద్యార్థులపై నిర్లక్షయం వహిస్తున్న ఐటీడీఏ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ లేకపోవడం వలన ఇలాంటివి



జరుగుతుందని వారు అన్నారు నెలకు మూడుసార్లు మెడికల్ క్యాంపులు హాస్టల్స్ లో పరిశుభ్రత లోపం వలన ఇలాంటివి జరుగుతున్నాయి కాబట్టి ఐటీడీఏ జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జిల్లాలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు. విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని విద్యార్థి మృతికి కారణమైన వారిని వెంటనే విధుల నుంచి తొలగించి మృతి చెందిన విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని తల్లిదండ్రులకు న్యాయం చేయాలి స్థానికంగా వార్డెన్ మరియు హెచ్ఎం ఆశ్రమ పాఠశాలలో ఉండాలని వారు డిమాండ్ చేశారు ఇటువంటి సమస్యలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు విద్యార్థుల సమస్యల పరిష్కరించని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఐటీడీఏ ముట్టడి నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు.

# ములుగు వార్త

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సన్రైజర్స్ హై స్కూల్ విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ పెట్టం రాజు**



**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ములుగు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 13న బండారుపల్లి గురుకుల పాఠశాలలో నిర్వహించబడిన ట్రైయాతలాన్ అథ్లెటిక్స్ పోటీలు అండర్ 15 అండర్ 16 విభాగాలలో సన్రైజర్స్ పాఠశాల నుండి పాల్గొన్న విద్యార్థులు, డి. వెంకటేష్, ట్రైయాతలాన్, యు .కార్తీక్, జీ. వైష్ణవి అండర్ 14 బి గ్రూప్, మరియు ఆర్ నందు షార్ట్ పుట్ అండర్ 16 పోటీలలో పాల్గొని ఘనమైన ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పెట్టం రాజు గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్, పి ఈటి ఋశ్రీకాంత్ మరియు సురేష్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పోస్టర్ ఆవిష్కరణ

**పోస్టర్ ఆవిష్కరించిన బడే నాగజ్యోతి**



**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత, టిఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన సందర్భంగా రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గారి కోటి వృక్షార్చన గ్రీన్ ఇండియా చాలెంజ్ పోస్టర్ ను ములుగు జిల్లా కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి తీళిళీ పార్టీ ములుగు నియోజక వర్గ ఇన్చార్జి శ్రీమతి బడే నాగ జ్యోతి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ ములుగు ఇంచార్జ లాంజపెల్లి ప్రవీణ్, ములుగు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మి రమేష్ రెడ్డి. గారు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఘరిగా రఘు.వేముల పెల్లి బిక్షపతి.మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య మండల కోఆప్షన్ సభ్యులు ఎండి యూనిస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బొమ్మినేని సురేష్ రెడ్డి, దేవర రాజు, విజయ, పుర్రె స్వరూప కొమరం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బాదం

*ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ గారి సిసి అయినా భరత్ కుమార్ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, కార్యదర్శి సహోదరు రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షులు కాసిడి సుదర్శన్ రెడ్డి, రైస్ మిల్లర్లు మహిపాల్ రెడ్డి, రేపాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్లకి.....ఆకరి మొక్కులు

**తాడ్వాయి ప్రభాతవార్త(16 ఫిబ్రవరి)** నాలుగురోజుల పాటుఅంగరంగా వైభవంగా మినిజాతర సాగింది. శనివారం అమ్మవార్లను గద్దెలనుంచి వనప్రవేశంకు వెల్లినట్లుగ పూజారులు గద్దెలకు శనివారం సాయంత్రం చేరుకున్నారు. భక్తుల రద్దీ కొనసాగుతుంది. పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. గద్దెలపై పూజారులు ప్రత్రేక పూజలు చేసి ఆమామవార్లకు మొక్కులు సమర్పించారు. గ్రామస్తులను, భక్తులను సల్లంగ సూడాలని మీ దీవెనెలె,మాకు కొండంతా అండగా ఉఅటాయని సమ్మక్కపూజారులు, కన్నెపెల్లెలో సారలమ్మ పూజారులు దీవెనెలె తీసుకున్నారు. గద్బెలనుంచి డోలివాయిద్యాలతో కదిలిగుడికి,,చేరుకున్నారు. పూజారుల ఇండ్లలో చివరిరోజు అయినందున ఇండ్లన్ని నీళ్లతో శుభ్రంచేసి అలంకరించారు. పూజాకార్రమాలు చేశారు. సమ్మక్క సారలమ్మలకు దూప,దీప నైవేద్యాలను సర్పించారు. ఆడబిడ్డలు అమ్మవార్లకు అంంరిని సల్లంగా సూడాలని మొక్కులు సమర్పించారు. ఆదివారం అలుపెరుగని మొక్కులు,,,!! ఖిఖి భక్తులు అదివారం సెలవుదినం కావడంలో ఇసుకపోస్తె రాలనివిధంగా వచ్చారు.అలుపెరుగని మొక్కులను సమర్పించారు. ఉదయ మె మేడారం సందర్శించి జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేశారు. నిలువెత్తు బంగారంతో గద్దెలకు చేరుకున్నారు .ఈమూడు రోజులు మినిజాతర జరిగింది. ఒకఎత్తైతె ఈఆదివారం అంతపబ్లిక్ వస్తారు. పోలీసులు కూడకంట్రోల్ చేయలేక ఇబ్బందిపడినట్లు తెలసింది. కిక్కిరిసిన



భక్తులుగద్దెలపై దర్సనంకోసం ఉండటంతో పోలీసులు ఇబ్బందిపడ్డారు. జాతర పరిస రాలలో ఎక్కడచూసినా జనమె జనంగా ఆదివారం మారింది.. గుడులలో కొలువుదీరిన దేవతలు,,!! ఖి గద్దెలపై కొలువున్న దేవతలకు లక్షలాదిమంది భక్తులు మొక్కులు సమర్పించారు. జాతరముగిశాక దేవతలు గమ్యస్తాలైన గుడులకు చేరుకున్నారు. శనివారంరాత్రి పూజారులు తరలించి పూజలుచేశారు. గ్రామస్తులు, భక్తులు చివరిమొక్కులు సమర్పించుకున్నారు. ఆదివారంపూజారులు అడవికి! చివరిసారిగా అడవితల్లికి మొక్కులు సమర్పించు టకు పూజారులు వెల్లనున్నారు. నాలుగురోజుల పాటుజాతర నిర్వహణ జరిగింది. అమ్మవార్లకొలువులో అందరుఉన్నారు. అడవిలో భక్తులు విడిదిచేసి వంటావార్పుచేసి అక్కడకూడ దేవతలను యాది చేసుకుకున్నారు. కాని వేలాదిమంది భక్తుల రోదనలు భరించింది. అడవితల్లికి ఎవరు మొక్కలేదు. సమ్మక్కపూజారులు అడవికి వెల్లి యాటను మొక్కులిచ్చారు.

# మేడారంలో గల్లంతైన చంటి పాప

**తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు,**



**తాడ్వాయి ప్రభాతవార్త(16ఫిబ్రవరి)** మేడారంలో చంటిపాప గల్లంతైన దుర్ఘటన ఆదివారం చోటుచేసుకుంది. భక్తులకథనం ప్రకారం నర్సంపేటకు చెందిన కొందరు భక్తులు ఆదివారం మేడారం జాతరకు వచ్చారు. దేవతల దర్సనం అనంతరం షాపులవద్ద బోమ్నలు, బంగారం, తదితర సామాగ్రిని కొంటున్నారు. ఇంతలో పెద్దల వెంబటిగల చిన్నపాప వాల్లను వదిలి రోడ్డు వెంబటి నడుసుకుంటూ పోతుంది ఈపాపను కనిపెట్టిన మరొకమహిళ ఆపాపను చేరదీసి విషయాన్ని చేప్పి ప,లీసులకు అప్పగించారు. సామాగ్రి కొన్న అనంతరం పక్కచూస్తె పాప లేక పోయెసరికి ,పెద్దలు ఏడుస్తూ, కేకలువేస్తు రోడ్లన్నీవెతక సాగెను, పోలీసులకు ఈవిషయాన్నీ తెలిపెను వాల్లదగ్గరున్న పాప యఫియాను చూపించేను మాపాపనె అనితండ్రిరాజు తెలపడంతో తల్లిదండ్లకు పోలీసులు అప్పగించి మానవత్వం చాటారు.తన పాప లభించడంతో లతల్లిదండ్రులు పట్టలేని ఆనందుతో సంతోషం వ్యక్తం చేసి పోలీసులకు అభినందనలు తెలిపారు .తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్స్ ను డిఎస్పి రవీందర్ అభినందించారు. ఈవిషయం ఆప్పుడే జిల్లా అంతటా వ్యాపించడం సంచలనమైంది.జిల్లా ఎస్పిసైతం ప్రశంసించారు. మేడారం జాతరకు ఇంకా భక్తుల రాక ఇంకా కొన సాగుతుంది. భక్తులు పోటెత్తిపోయారు. ఇసుకపోస్తె రాలనివిధంగా ఉన్నారు. పోలీసులు బారీగామోహరించారు. భద్రతాచర్యలను చేపట్టారు. ఈక్రమం లోనె ఈసంఘటన చోటుచేసుకుంది. జాతరముగిసింది. అయినప్పటికి భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు.

# మండల కేంద్రంలో ధ్వజస్తంభ పున ప్రతిష్టాపన

గోవిందరావుపేట ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం ధ్వజస్తంభ పున ప్రతిష్ట సందర్భంగా ఆదివారం నాడు ధ్వజస్తంభానికి పాలాభిషేకం, జలాభిషేకం కార్యక్రమం అంగరంగ వైభవంగా ఆలయ పూజారి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ధ్వజస్తంభ దాత తాతినేని పిచ్చేశ్వరరావు సునంద దంపతులు,మాచినేని సాంబశివరావు సరోజన, మరియు సూది రెడ్డి లక్ష్మారెడ్డి, స్వప్న దంపతులతో వేద పండితులు హోమ కార్యక్రమాన్ని ప్రజల సమక్షంలో ఎంతో ఘనంగా నిర్వహించి ధ్వజ స్తంభానికి పాలాభిషేకం,జలాభిషేకం గ్రామ ప్రజలతో వేద పండితులు పూజలు చేయించారు. గ్రామంలోని మహిళలు,ఆడపిల్లలు ఇంటి వద్ద నుండే



బిందెలతో నీళ్ళు,పాలు తీసుకొని వచ్చి ధ్వజస్తంభానికి అభిషేకాలు చేశారు. సోమవారం నాడు ఉదయం 8.19ని లకు, జరిగే ధ్వజస్తంభ పునప్రతిష్ట కార్యక్రమానికి నిర్వహణ కమిటీ అధ్యక్షులు మాచినేని బాబురావు, ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ రాజు సత్యనారాయణ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ద్వజస్తంభ కార్యక్రమాన్ని గ్రామ ప్రజల సన్నిధిలో రామాలయం కమిటీ ఆధ్వర్యంలో ఎంతో గొప్పగా నిర్వహిస్తున్నారు కనుక మండలంలోని గ్రామాలు అందరూ విచ్చేసి ద్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించాలని ఆలయ కమిటీ కోరుకున్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన కట్ల నర్సిరెడ్డి, అదే గ్రామానికి చెందిన హైమత్ అలి గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పరామర్శించి వారికి అండగా నిలబడి, 15వేల రూపాయలు రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పాశం మాధవరెడ్డి, జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, మాజీ ఉపసర్పంచ్ బేతి దేవేందర్ రెడ్డి, పాలెం యాదగిరి, తిప్పారపు రాజబాబు, దీకొండ భరత్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

**పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పసర ఎస్ ఐ అచ్చు. కమలాకర్ హెచ్చరించారు. ఆదివారం రోజున పసర పోలీస్ స్టేషన్ పరిధిలో తన సిబ్బందితో కలిసి ఇసుక లారీలను తనిఖీ చేశారు. ఇసుక లారీల యజమానులు డీడీలు లేకుండా తరలిస్తే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. అదేవిధంగా క్వారీల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు, పాటించాలని సూచించారు. ఒక లారీకి బదులు మరొక దానిలో ఇసుకను తరలించిన, ఓవర్ లోడ్ ఉన్న, జెసిబి లోడింగ్ చార్జీల పేరుతో అక్రమ వసూళ్లు చేసిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## ఏటూరునాగారం వార్త

# ఈక అప్పయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలోని కర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఈక అప్పయ్య సతీమణి ఈక సారక్క గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం నాడు దశదిన ఖర్మ సందర్భముగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మండల నాయకులు,గ్రామ నాయకులతో కలిసి 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఈక అప్పయ్య ని పరామర్శించి ఓదార్చి, ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం అధ్యక్షుడు పన్నాల ఎల్లారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, ఈక జగ్గారావు, పెండెకట్ల బాలరాజు, పంగ శ్రీను, పసర గ్రామ యూత్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి, గొంధి కిరణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేడు చల్వాయిలో మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు..

**బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను సోమవారం నాడు ఉదయం 10 గంటలకు చల్వాయి గ్రామ శివారులో రామిడి శ్రీనివాస్ రెడ్డి పార్కింగ్ స్థలంలో కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా భారీ కేక్ కటింగ్ నిర్వహించుచున్నట్లు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్ తెలిపారు. అదేవిధంగా వృక్షార్చన లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం కూడా ఉన్నది ఉంటుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్ల పంపిణీ చేస్తున్నామని,కావున బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ జడ్పిటిసి ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మండలంలోని వివిధ సంఘాల అధ్యక్షులు అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు పిఎసిఎస్ డైరెక్టర్లు మండల మహిళా అధ్యక్షురాలు ఉద్యమకారులు, మండలంలోని సీనియర్, అన్ని గ్రామాల మహిళ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువకులు మరియు కేసీఆర్ అభిమానులు అందరూ సకాలంలో పై కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయగలరని నరసింహ నాయక్ కోరారు.

# నేడు భాగ్యతండా లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరవుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** పెద్దలు తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి, ముఖ్యమంత్రివర్యులు, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కెసిఆర్ గారి పుట్టినరోజు 17 సోమవారం ఉదయం 8 గంటలకు ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని భాగ్య తండాలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని టిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ తెలిపారు.

# కార్యకర్తలకు దిశా నిర్దేశం :కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి

*ప్రభాతవార్త సుబేదారి:*

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ కోసం రూ. 10 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. మరో రూ. 10 లక్షల కోట్లు రుణాలరూపంలో ఇచ్చామన్నారు. రామగుండంలో రూ. 7వేల కోట్లతో యూరియా యూనిట్, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, జాతీయ రహదారుల కోసం రూ. 1.20 లక్షల కోట్లు, రూ. 80 వేల కోట్ల నిర్మాణం కొనసాగుతుందని, వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, రామప్ప దేవాలయానికి రూ. 150 కోట్ల కేటాయింపు, యూనిస్కో గుర్తింపు, 40 రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ, కొమురవెల్లి రైల్వే స్టేషన్, సమ్మక్క సారాలమ్మ దేవాలయ అభివృద్ధికి రూ. 1000 కోట్లు, ఎయిమ్స్ ఆసుపత్రికి నిర్మాణానికి రూ.1350 కోట్లు, హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ కు పచ్చజెండా, ఎన్టీపీసీ 850 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, ఫ్లోటింగ్ యూనిట్, ఎరువులపై రూ. 60వేల కోట్ల సబ్సిడీ, కిసాన్ సన్మాన్ నిధి, గ్రామ పంచాయితీలకు రూ. 13వేల కోట్లు, ఇన్ కంట్యాక్స్ రూ. 12.75 లక్షల వరకు తగ్గింపు, జహీరాబాద్ లో ఇండస్ట్రీయల్ పార్కు, ఐదు కేజీల ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు.

**2018లో బీఆర్ఎస్ చంకలు గుద్దుకున్నారు..**

ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం హనుమకొండలో విలేఖరుల సమావేశంలో ప్రసంగించి తెలంగాణకు ఏం చేశారనే వారి నోళ్లను ఆధారాలతో సహా నిరూపించి మూయించారు. ప్రాగా టూల్స్, ఐడీపీఎల్, హెచ్ ఎంటీ, ఆల్విన్ లాంటి అనేక సంస్థలు మూతపడ్డాయన్నారు. బయ్యారం సంస్థ స్థాపించాలంటే లాభమా? నష్టమా? అనే సర్వే ప్రకారం ముందుకు వెళతామన్నారు. బయ్యారంపై కేంద్రం ప్రకటన చేయలేదన్నారు. తామే ఏర్పాటు చేస్తామని 2018లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ లు చంకలు గుద్దుకున్నారని చెప్పారు. వాస్తవంగా ఆ సంస్థ రావాలనే తనకూ ఉందని, కానీ స్టీల్ లభ్యత ఉండదని తెలిసిన తరువాత ప్రజల డబ్బును నష్టం చేయలేమన్నారు.

**బీజేపీకి సానుకూల ఫలితాలు..**

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు ఉపాధ్యాయ, పట్టభద్రుల మూడు ఎన్నికల్లోనూ బీజేపీ పోటీ చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మూడుస్థానాల్లో బీజేపీకి సుహృద్భావ వాతావరణం కనిపిస్తుందని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. బీజేపీకి ఈ ఎన్నికలు పూర్తి సానుకూల ఫలితాలను ఇవ్వబోతున్నాయని తెలిపారు. అసంతృప్తి జ్వాలలు.. బీఆర్ ఎస్ పట్ల వ్యతిరేకతతో గతంలో ప్రజలు మార్పు కావాలని కోరుకున్నారు. ఆ మార్పు రేవంత్ రెడ్డి ఉపన్యాసాలు, రాహుల్ ప్రసంగాలతో మభ్యపెట్టడం వల్ల అధికారంలోకి వచ్చారు. కానీ ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్యారంటీలు, హామీలు అమలు చేయడంలో, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో హస్తం పూర్తి వైఫల్యం చెందింది. రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ అసంతృప్తి బాహాటంగానే వెళ్లగక్కుతున్నారు. బీఆర్ఎస్ కు పదేళ్లలో అసంతృప్తి రాగా, కాంగ్రెస్ ఏడాదిలోనే అసంతృప్తి సెగలు తగుతున్నాయి.

**మండలిలో అన్ని సమస్యలు లేవనెత్తుతాం..**

శాసనమండలి ప్రాధాన్యతను తగ్గించేలా బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. సభ్యులందరినీ మూకుమ్మడిగా టీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉద్దేశ్యాలను దెబ్బతీశారు. ఈ కౌన్సిల్ ఉద్దేశ్యం ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను లేవత్తుతామన్నారు. సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక సూచనలతో రాజ్యాంగ నిర్మాతలు లెజిస్లేటివ్ కౌన్సిల్ కు రూపకల్పన చేశారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల కోసం, స్థానిక సంస్థల ఉద్యోగుల కోసం అదనపు అవకాశాలను కల్పించారు. వీరి నేతృత్వంలో లెజిస్లేటివ్ కౌన్సిల్ లో శాసనసభ చట్టం చేసి పంపిస్తే దానిపైన మరింత లోతుగా విశ్లేషణ పంపిస్తే వాటిపైన విద్యావంతులు మరిన్ని సూచనలు చేసి ప్రభుత్వానికి పంపించేవారన్నారు. ఈ రోజు ఆ పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను శాసనమండలి ద్వారా నెరవేర్చాలని మూడు స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని ఉద్యమకారులు, జేఏసీలో పనిచేసిన సంఘాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్ధతునిస్తున్నారు వారందరికీ




ధన్యవాదాలు తెలిపారు.

**బీజేపీ విజయం..**

సర్వోత్తం రెడ్డి వరంగల్, ఖమ్మం నుంచి పోటీ చేస్తున్నారని అన్ని సంఘాలు, ఉపాధ్యాయులు అభిమానించే వ్యక్తి అని అన్నారు. బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ నుంచి కొమురయ్య ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి అంజిరెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రజలు, పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఆశీస్సులతో విజయం సాధిస్తామన్నారు. నిస్సహాయ స్థితిలో కాంగ్రెస్.. వందరోజుల్లో ఆరుగ్యారంటీ అమలు సంవత్సరం పూర్తి అయినా కాంగ్రెస్ వైఫల్యం చెందిందన్నారు. రైతాంగ, నిరుద్యోగులు, విద్యారంగం ఏ ఒక్కటి అమలు చేయలేని నిస్సాహాయ స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. ప్రతీ వారానికి ఒకసారి వైఫల్యాలను మళ్లించేందుకే ప్రజల్లో వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని కొత్త అంశాల వైపు మళ్లిస్తూ సీఎం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

**ఢిల్లీ పర్యటనలో మర్మం ఏమీ లేదు..**

**బీజేపీపై విమర్శలు తప్పా..**

ప్రతీవారం ఢిల్లీకి వెళ్లడమే సీఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అక్కడి రాహుల్ మాటలను ఇక్కడకు మోసుకువచ్చి మోదీ, బీజేపీలపై విమర్శలు చేయడం తప్ప ఆయన చేపట్టే పర్యటనల్లో మర్మం ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రజలు అనేకమంది సీఎంలను, మంత్రులను చూశారని, పోలీసు నిర్భంధాలను, తూటాలను ఎదుర్కొని తెలంగాణ సాధించుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హామీలను తుంగలో తొక్కేలా వైఫల్యాల నుంచి తప్పించుకుంటున్నారని అన్నారు.

**హామీలపై నిలదీస్తాం..**

శాసనమండలిలో అడుగడుగునా కాంగ్రెస్ హామీలను నిలదీస్తాం, ప్రశ్నిస్తామని ఇప్పటివరకు ఆ పార్టీకి ఇచ్చిన సమయం ఎప్పటికో పూర్తయి పోయిందని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాల ప్రకటన, ఫీజు రీయింబర్స్ మెంట్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు జీతాలు ఇవ్వలేని, బోధన కల్పించలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. టీచర్లు రిటైర్మెంట్ అయితే బెనిఫిట్స్ అందించలేని పరిస్థితుల్లో ఉందన్నారు. వేతన సవరణ కమిటీ ఇంతవరకూ ప్రభుత్వం దృష్టిలో ఆలోచించలేదన్నారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాళా తీయించాయి..**


నరేంద్ర మోదీ ప్రభుత్వం డీఎలు ఎప్పటికప్పుడు అందిస్తుందన్నారు. కానీ ఈ రాష్ట్రంలో అతీగతీ లేదన్నారు. బీఆర్ఎస్ అప్పు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించి కుటుంబం అంతా దోచుకున్నదని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే దిశలో పాలిస్తుందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు అప్పుల పాలు చేశాయన్నారు. భూములు అమ్ముదాం, అప్పులపైనే ప్రభుత్వానికి దృష్టి ఉందని, హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ఈ ప్రభుత్వాలకు ఒక కార్యాచరణ ప్రణాళిక, రోడ్ మ్యాప్ లేదన్నారు. ఎక్కువ రోజులు ఆరోపణలు, విమర్శలు చేసినంత మాత్రాన తెలంగాణ ప్రజల కడుపు నిండదన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు.రాష్ట్రంలో దయనీయ పరిస్థితిలో ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బీజేపీ ఉపాధ్యాయులకు, పట్టభద్రుకు, ప్రజలకు అండగా ఉండాలనే మూడు స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. పట్టింపు, సానుభూతి, అండగా ఉండే శక్తి ఉందని అందుకే తాము పోటీలో ఉన్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఏ ఒక్క బీసీ సంఘమైన కాంగ్రెస్ వేసిన సర్వేకు ఆమోదం తెలిపారా?అని ప్రశ్నించారు. బీజేపీ కులగణనను సమర్థిస్తుందన్నారు. బీజేపీ ఎప్పుడైనా బీఆర్ఎస్ తో కలిసిందా? అని అడిగారు. తాము కుంభకోణాలు, అవినీతిని ఎప్పటికీ సహించబోమన్నారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.

## జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలి

**టీఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్**

*ఫిబ్రవరి 16, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో జర్నలిస్టులకు రద్దు చేసిన రైల్వే రాయితీ పాసులను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ తోపాటు యూనియన్ సభ్యులతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. ఆదివారం నల్గొండ, ఖమ్మం, వరంగల్, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరానికి వచ్చిన కిషన్ రెడ్డిని టీఎస్ జెయు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికీ రైల్వే శాఖ రాయితీ పాసులను పునః ప్రారంభించాలని వినతి పత్రంలో కోరారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో రైల్వే మంత్రిత్వ శాఖ జర్నలిస్టులకు రాయితీ పాసులను రద్దు చేసినప్పటి నుంచి అక్రిడిటేషన్ జర్నలిస్టులందరూ వార్తలు, కథనాలు, తదితర ప్రెస్ సంబంధిత పనుల కోసం సొంత ఖర్చులతో ప్రయాణాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. అంతే కాకుండా రైలులో ప్రయాణం చేసేటప్పుడు అదనపు మద్దతు అవసరమయ్యే కొన్ని వర్గాల ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరచవలసిన అవసరం ఉందని ఆ లేఖలో మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేసే జర్నలిస్టులకు తక్షణమే రైల్వే శాఖ రాయితీ పాసులను పునర్ ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సాధించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, కందికొండ గంగరాజు, నీరుటి శ్రీహరి, మంచోజు హరికృష్ణ, బేర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వేలో నమోదు కాని వారు రీ సర్వేలో పాల్గొనాలి

**కుల గణన రీ సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్ సంధ్యారాణి.**

*ఫిబ్రవరి16 ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్:*

తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో ఎవరైతే వివిధ కారణాలచే నమోదు చేసు కూలేని వారి కోసం మరోసారి నిర్వహిస్తున్న సర్వే ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్, కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, కరీమాబాద్ మీ సేవా కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, ఆయా కేంద్రాల్లో రిసర్వే లో నమోదు వివరాల తీరును, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి ఫిబ్రవరి 28 వరకు సర్వేను నిర్వహిస్తారని, ఇప్పటి వరకు కుల గణనలో నమోదు కాని కుటుంబ సభ్యులు మాత్రమే నమోదు చేసుకొనుటకు ప్రభుత్వం తిరిగి అవకాశం



కల్పించిందని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. వరంగల్ నగర వ్యాప్తంగా 3 ప్రజా పాలన సేవా కేంద్రాలైన పోచమ్మ మైదాన్ ఈసేవా కేంద్రం, కాశీ బుగ్గ సర్కిల్ ఆఫీస్ కేంద్రం, కరీమాబాద్ ఈ సేవా కేంద్రంలలో, నర్సంపేట తహసిల్ కార్యాలయంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిడబ్ల్యూఎంసీ వరంగల్ పరిధి లోని అన్ని వార్డులలో, నర్సంపేట మునిసిపల్ వార్డుల్లో స్వచ్ఛ ఆటోల, టామ్ టామ్ ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ఆయా వార్డులలో ఇంకను కుల గణనలో వివరాలు నమోదు చేసుకొని వారిని ప్రోత్సహించాలని సంధ్యారాణి అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 040211111111 కి ఫోన్ చేసి కూడా నమోదు చేయవచ్చని, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, అలాగే ఆన్లైన్ లో ఫారం ని డౌన్లోడ్ చేసుకొని దానిని సంబంధిత ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఆన్లైన్ సర్వే ఫారం ద్వారా https://seeepcsurvey.cgg.gov.in సైట్ లో నింపి మరియు సంతకం చేసి దగ్గర లో ఉన్న ప్రజా పాలన సేవా కేంద్రాలలో ఇవ్వవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేకు సహకరించాలని, పూర్తి వివరాలను ఇవ్వాలని ఆదనవు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, బల్దియా రెవిన్యూ అధికారి షాజాదిబేగం, పర్యవేక్షకులు హాబీబుద్దీన్, ఆర్ ఐ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరే కుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సుకినే సంతాజి.

*ప్రభాత వా ర్త ఎలకతుర్తి.*

ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సుకినే సంతాజిని ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు శెట్టిపల్లి శివాజీ తెలిపారు. ఆదివారం మండలంలోని దామేర గ్రామంలో శివాజీ విగ్రహావిష్కరణలో శెట్టిపల్లి శివాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరె కులానికి ఆరె కులానికి చింతలపల్లి గ్రామానికి చెందిన సుఖిన సంతాజిచేసిన సేవలు



ఎనలేనిమని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు గుర్తించి, ఆయన సేవలు రాష్ట్రానికి అవసరమని, తెలిపారు. సంతాజి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు అధ్యక్షులు శివాజీకి, గౌరవ అధ్యక్షులు నాగూర్ల వెంకన్న, ఉపాధ్యక్షులు జెండా రాజేష్, సోమిడీ అంజన్ రావులకు, కృతజ్ఞతలు తెలిపారు

## హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గా గొర్రె మహేందర్ నియామకం.

**.రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతం చేతులమీదగ నియమక పత్రం అందజేత.**

**హర్షంవ్యక్తంచేసిన మండల కాంగ్రెస్ నాయకులు**

*.ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని ధామేర గ్రామానికి చెందిన గొర్రె మహేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు జిల్లా ఎస్సి సెల్ చెర్మేన్ పదవి బాధ్యతలు అప్పచెప్పినట్లు టీ పిసీసీ రాష్ట్ర చైర్మన్ నగరిగారి ప్రీతం అన్నారు ఈ నియా మకపత్రాన్ని అందుకొని . ఈ సంధర్బంగా గొర్రె మహేందర్ మీడియాకు వివరించారు వారు ఈ



సంధర్బంగా మాట్లాడుతూ.... తన నియామకానికి సహకరించిన మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ న్న సీతక్క కొండ సురేఖ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు వారన్నారు కాంగ్రెస్ పార్టీ జెండాను పట్టుకొని ఊరు ఉరా తిరుగుతూ యువకులను చైతన్యం పరుస్తూ నా వంతు కాంగ్రెస్ పార్టీ బలో పేతం చేయుటకు సీనియర్లను అనుసరిస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుక వెళ్తానని ఈ సంధర్బంగా అన్నారు నియోజకవర్గంలో జిల్లాలో నా వంతుగా కృషి చేసినందుకు దక్కిన గౌరవంగా భావిస్తానని నాకు ఇచ్చినటు వంటి బాధ్యతలను పూర్తిస్థాయిలో అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు మీడియా ద్వార తెలిపారు.

## సర్వే వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**కాజీపేట సర్కిల్ కార్యాలయంలో సిటిజన్ సెంటర్ సందర్శన.....**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

సర్వే వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. .ఈనెల 16 నుండి 28 వరకు సర్వేలో పాల్గొనని, వివరాలు నమోదు చేసుకోని నగర వాసుల కోసం కుల గణన సర్వే కొనసాగుతున్నందున ఇందుకోసం ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నమోదు తీరు పరిశీలన లో భాగం గా కమిషనర్ ఆదివారం కాజీపేట సర్కిల్2 లో ఏర్పాటు చేసిన సిటిజన్ సర్వీస్ సెంటర్ ను సందర్శించి వివరాల నమోదు



తీరును పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వాసులు సర్వేలో కచ్చితంగా పాల్గొనాలని ఇందుకోసం సర్వేలో పాల్గొనని వారికోసం ప్రభుత్వం తిరిగి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని నగరవాసులు వినియోగించుకోవడానికి వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు తో పాటు బల్దియా వ్యాప్తంగా 8 కేంద్రాలలో వారి యొక్క వివరాలు సమర్పించేలా ఏర్పాటు చేయడం జరిగిందని, లేదా ఆన్లైన్ సర్వే ఫారం ద్వారా https://seeepcsurvey.cgg.gov.in సైట్ లో నింపి , సంతకం చేసి దగ్గర లో ఉన్న ప్రజా పాలన సేవా కేంద్రాలు అందజేయవచ్చని అన్నారు. ప్రజలలో అవగాహన కోసం ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి సర్వేలో లో వివరాలు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట డిప్యూటీ కమిషనర్ జి ,రవీందర్ రెవెన్యూ అధికారి యూసుఫోద్దిన్, సూపరిండెంట్ అనిల్ ,ఆర్ ఐ లు దేవరాజ్, రజని, బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే లో నమోదు చేసుకోనివారు మీ సేవ కేంద్రాల్లో సమాచారం అందజేయండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేబల్దియా వ్యాప్తంగా 8 కేంద్రాల ఏర్పాటు...**

**టోల్‌ఫ్రీ నెంబర్ 04021111111 ను సద్వినియోగం చేసుకోండి....**

**ఈ నెల 16 నుండి 28 వరకు సమాచార నమోదుకు అవకాశం.**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించిన సమగ్ర ఇంటింటి సర్వే లో ఇప్పటివరకు నమోదు చేసుకొని వారు ప్రజా పాలన కేంద్రాల్లో సమాచారం అందజేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తెలిపారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ తాళం వేసి ఉన్న ఇళ్లు, ఆసక్తి లేకపోవడం తదితర కారణాల వ ల్లసామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల గణన ఇంటింటి సర్వే హౌస్‌లిస్ట్‌లో ఉండి సర్వే చేయని కుటుంబాలకు ఫిబ్రవరి 16 నుంచి



28 ఫిబ్రవరి వరకు మరో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇందుకోసం టోల్ ఫ్రీ నంబర్ 04021111111 కు ఈ నెంబర్ కు ఉ.9 నుండి సా.5 గం. ల మధ్య కాల్ చేసి సమాచారం అందజేయవచ్చునని, లేదా ఆన్‌లైన్ ఫారమ్ డౌన్‌లోడ్: సర్వే ఫారమ్‌ను https://seeepcsurvey.cgg.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోని, నింపి సంతకం చేసిన తర్వాత, దానిని సమీపంలోని ప్రజా పలాన సేవా కేంద్రంలో సమర్పించవచ్చుని, లేదా జీ డబ్ల్యూ ఏం సి కి సంబంధించి ఖాజీపేట సర్కిల్ పరిధి లో ఐదు ప్రజా పాలన సేవా కేంద్రాలు 1) కాజీపేట సర్కిల్ ఆఫీసు నందు, 2), సుబేదారి వాటర్ ట్యాంక్ ఆఫీస్ 3) నక్కలగుట్ట వాడటం ఆఫీస్ 4) అశోక థియేటర్ ఎదురుగా మీ సేవ కేంద్రం 5) నయీమ్ నగర్ మీసేవ కేంద్రం, కాశీబుగ్గ సర్కిల్ పరిధి లో మూడు కేంద్రాలు 1.పోచమ్మ మైదాన్ ఈసేవా కేంద్రం 2.కాశీ బుగ్గ సర్కిల్ ఆఫీస్1 కేంద్రం 3. కరీమా బాద్ ఈ సేవా కేంద్రం లలో సమాచారం అందజేయాలని అన్నారు. ఈ నెల 16 (ఆదివారం) ఐనప్పటికి ప్రజా పాలన కేంద్రాలు పనిచేస్తాయని ఈ అవకాశాన్ని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాఖడే..**

**రూ.7,23,289 పన్ను చెల్లించిన మెడికోవర్ ఆసుపత్రి యాజమాన్యం....**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని బల్దియా బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాఖడే అన్నారు. హనుమకొండ హంటర్ రోడ్ లో గల మెడికోవర్ యాజమాన్యం మున్సిపాలిటీకి చెల్లించాల్సిన ఆస్తి పన్ను రూ.7 లక్షల 23 వేల 289 చెక్ ను ఆదివారం ఖాజిపేట సర్కిల్ కార్యాలయంలో కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భం గా కమిషనర్ బల్దియా వ్యాప్తం గా విద్యాసంస్థలు, హాస్పిటల్ లు వ్యాపార, వాణిజ్య సంస్థలు, గృహాలు ఆస్తి పన్నులు విధి గా సకాలంలో చెల్లించి నగర ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జి,రవీందర్ రెవెన్యూ అధికారి యూసుఫోద్దిన్ సూపరిండెంట్ అనిల్ ఆర్ ఐ లు దేవరాజ్ రజని బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.






## చత్రపతి శివాజీ మహాయోధుడు

**విగ్రహ అవిస్కారణలో. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షుడు నాగుర్లవెంకన్న..**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి..*

ఆరె కుల బాంధవుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహావిష్కరణకు హాజరై మాట్లాడారు. విగ్రహ కమిటీ చైర్మన్ మోడీ అధ్యక్షతన సభ నిర్వహించారు. ముందుగా చత్రపతి శివాజీ ఆవిష్కరణ చేసుకొని అరె కులాస్తులు దామెరలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, విగ్రహావిష్కరణకు శ్రమించిన దామెర గ్రామ విగ్రహ కమిటీ, ఆరె సంక్షేమ సంఘ కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. ఆరె కులస్తులతో పాటు అందరికీ ఆరాధ్యుడైన శివాజీ మహరాజ్ స్ఫూర్తిని



అందరూ తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ఆరె కులస్తులకు సూచించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అద్భుతమైన శివాజీ విగ్రహాన్ని దామెరలో ఆవిష్కరించిన ఆరె సంఘం కమిటీ వారిని అభినందించారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ తమ రాజుగా అభివర్ణించాలని ఛత్రపతి శివాజీని యోధులుగా భావించుకోవాలని పేర్కొన్నారు శివాజీ మహరాజ్ నే తమ నాయకుడిగా పిల్లలు భావిస్తున్నారని చెప్పారు. శివాజీ పుట్టిన కులంలో జన్మించిన ఆరె కులస్తులు అదృష్టవంతులని వెల్లడించారు. అయితే, ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక్క ఆరె కులానికి చెందిన నాయకుడు మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీ, ఆరె సంక్షేమ సంఘం ఉద్యమ కమిటీ చైర్మన్ సోమిడి అంజన్‌రావు, సంఘ ఉపాధ్యక్షుడు జెండా రాజేశ్, మండల గౌరవ అధ్యక్షులు సుఖినే సంతాజి, సుక్కిన సుధాకర్ రావు, హింగే ,భాస్కర్, సాంబరావు, కరట్లపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ చరిత్రకారుడు గొప్పయోధుడు...

**ఎస్సై ప్రవీణ్ కుమార్..**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల మూలోని దామేరా గ్రామములో ఆదివారం రోజున చత్ర పతి శివాజీ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలవేసి ఈ సందర్భంగా మాట్లాడారు చత్రపతి శివాజీ మహాయోధుడని చత్రపతి శివాజీ నీ ఆయన కొనీయాడుతూ వారు అభివర్ణించారు.. ఈ కార్యక్రమంలో శివాజీ విగ్రహ సాధన కమిటీ విగ్రహ కమిటీ ఆరె కులస్తులు వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు

## ఆదర్శ రైతుగా ప్రశంసా పత్రం అందుకున్న కిషన్ రావు

**జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలిపిన కిషన్ రావు**

*నడికూడ, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :*

ఆకాశవాణి వరంగల్ కేంద్రం లో కిసాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా గత 20 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ, వివిధ పంటలు




పండిస్తూ, అధిక దిగుబడి సాధిస్తున్నందున ఆదర్శ రైతుగా నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన వరికెల కిషన్ రావుకు జిల్లా వ్యవసాయ అధికారులు ప్రశంసా పత్రం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది...ఈ సందర్భంగా వరికెల కిషన్ రావు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు. వరికెల కిషన్ రావు కు బంధువులు, మిత్రులు, రైతులు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు..

**జనగామ టౌన్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**
జనగామ జిల్లాలో 14వరోజు ఆదివారం స్పెల్ 3 ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయి. ఈసందర్భంగా జిల్లాలో జరిగిన మొదటి, రెండవ సెషన్‌లలో భాగంగా మొత్తం 339మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం జరిగిన ప్రాక్టికల్‌పరీక్షలకు జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో 161మంది విద్యార్థులకు గాను 8మంది విద్యార్థులు గైర్హజరు కాగా, 153మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు 195మంది విద్యార్థులకు గాను 9మంది విద్యార్థులు గైరాజరు కాగా, 186మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం రెండుసెషన్‌లలో కలిపి 356మంది విద్యార్థులకు గాను 17మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 339మందివిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను (డీఐఈవో) జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే.జితేందర్‌రెడ్డి జనగామలోని పలు పరీక్షాకేంద్రాలను సందర్శించారు. అలాగే జిల్లా పరీక్ష నియంత్రణ అధికారులు ఎస్.శ్రీనివాస్, వి.శేఖర్ జఫర్‌గఢ్, జనగామ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

## జనగామలో కారు బీభత్సం..

### - సంఘటనలో ఐదుగురికి తీవ్రగాయాలు

**జనగామ టౌన్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలోని సూర్యపేట రోడ్డులో అతివేగంతో అదుపుతప్పిన ఓ కారు రోడ్డుపక్కన నడుస్తున్న పాదచారులతోపాటు పక్కన నిలిపిఉన్న బైక్‌లపైకి దూసుకెళ్లిన సంఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడగా పలు బైకులు ధ్వంసమైన సంఘటన ఆదివారం నెలకొంది. సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల



ప్రకారం... సూర్యపేట రోడ్డులోని బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూం ముందు జనగామ చౌరస్తానుంచి నెల్లుట్ల వైపు వెళ్తున్న ఏపీ 36 ఎటీ 1179నంబరుగల కారు అతివేగంతో రోడ్డుపక్కన నడుస్తున్నవారిని ఢీకొంటూనే రోడ్డుపక్కన నిలిపిన వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈసంఘటనలో రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికిచెందిన కొయ్యడ రాకేష్, రఘునాథపల్లికి చెందిన కొయ్యడ శ్రావణ్, సింగిరెడ్డి సంతోష్‌కుమార్, గుంటూరు జిల్లాకుచెందిన పెరువాల మేరీ, నెల్లుట్లకు చెందిన దామెర కల్పనలు తీవ్రంగా గాయపడినట్లుస్థానికులు తెలిపారు. వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా, సంఘటనపట్ల ఒక్కసారిగా స్థానికులు దిగ్భ్రాంతికి గురై కారులో ఉన్న వారిని పట్టుకుని పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సంఘటనకు బాధ్యులైన వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సంఘటనపై కేసునమోదుచేసి సీసీ పుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలిపారు

## బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ శైవక్షేత్రం ఒక్కటైనా కొడవటూరు సిద్దేశ్వర దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ, ఆలయ ప్రధాన అర్చకులు ఓం నమశివయా, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి బాల్యమిత్రుల భరోసా

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**
కడదాకా కాకుండా కడతేరినంక కూడా అతని కుటుంబానికి బాసరగా నిలిచారు బాల్యమిత్రులు. 1985-86 సంవత్సరం 10వ తరగతి మిత్రులు సుమారు 40ఏళ్ల అవుతున్నా వారి స్నేహాన్ని ఏమాత్రం మరిచిపోకుండా కలిసిమెలిసి ఉంటున్నారనడానికి ఈ సంఘటన నిదర్శనం. బచ్చన్నపేట మండలకేంద్రంలోని ఇటీవల నిరుపేద ఆటో కార్మికుడు గుంటిపల్లి శ్రీనివాస్ అకాలమరణం చెందడంతో బాల్యమిత్రులు ఎంతో బాధపడ్డారు. నిలువ నీడలేని ఆకుటుంబానికి పెళ్లీడుకొచ్చిన కూతురు, కొడుకును చూసి వారు చలించిపోయారు. ఎప్పుడో 40 ఏళ్ల కింద పదవ తరగతి తర్వాత



విడిపోయిన మిత్రులు ఇప్పటికీ నిత్యం వాట్సాప్ గ్రూప్‌లో శుభకార్యాలలో, వేడుకలలో తరచూ కలుస్తూనే ఉన్నారు. మిత్రుని బాధలు వారి వాట్సాప్ గ్రూప్‌లో తెలియపరచగానే అందరూ తమవంతు సహాయంగా ఆర్థికసాయం చేయడానికి ముందుకు వచ్చి అమ్మాయిపేరున పెళ్లికి లక్ష రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ మిత్రుడు కుటుంబ సభ్యులకు అందించారు. నాకెందుకులే అని నిమిషానికి మర్చిపోయే ఈ రోజుల్లో 40 ఏళ్లుగా వారి బాల్య స్నేహాన్ని గుండెల్లో భద్రపరచుకుంటూ సంతోషంలో, దుఃఖంలో అండగా ఉంటున్నందుకు ఎందరికో ఆదర్శం. ఇలా ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మేము ఒంటరైపోయామని బాధపడుతున్న సందర్భంలో శ్రీనివాస్ బాల్యమిత్రులు మాకెంతో భరోసా ఇచ్చి బంధువులు అయ్యారని వారి సహాయం ఎల్లకాలం మర్చిపోలేమని ఈసందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో దొంతుల చంద్రమోళి, పెద్దెట్టి వేణుగోపాల్, దేవరకొండ వెంకట్, పన్నీరు సత్యం, బొమ్మెన శ్రీనివాస్, భేతి శ్రీధర్, జిల్లా శ్రీనివాస్, తడకపల్లి నర్సింహులు, షంషేర్, పి.మల్లారెడ్డి, తుపాకుల బాల నారాయణ, గుంటుపల్లి పరమేశ్వర్, గుంటుపల్లి హరిరాములు, హరి, గుంటుపల్లి శోభన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి దాతల విరాళాలు

**నర్మెట, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**
ఆలయ అభివృద్ధికి విరాళం మండలకేంద్రంలో అతిపురాతన శివాలయం శిథిలావస్థకు చేరుకోగా గంగం నరసింహారెడ్డి భక్తులు గ్రామప్రజలతో



సహకారంతో పునర్నిర్మాణ పనులు చేపట్టారు. అట్టి పనులు పూర్తయిన సందర్భంగా దాతలు పాతురు మాధవి, మల్లారెడ్డి 20,116 దేవలపల్లి ప్రఫుల్ల ప్రభాకర్ రూ.51,116 ఆకులఅంజలి రామచందర్ రూ.11,116 పాతూరి స్వాతి పద్మారెడ్డి రూ.10,016 ఆలయ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి కి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి జంగిటి అంజయ్య నన్నారపు వెంకటరెడ్డి, దేవులపల్లిప్రతాప్, భాగ్యలక్ష్మీ, కొండ బాలయ్య, భూక్యభవన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాచేస్తే కఠినచర్యలు

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**
అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని బచ్చన్నపేట ఎస్ఐ ఎస్.కె.హమీద్ హెచ్చరించారు. ఆదివారం బచ్చన్నపేట మండలకేంద్రంలో పెట్రోలింగ్ తనిఖీల్లో భాగంగా నక్కవానిగూడెం రోడ్డు వైపు పెట్రోలింగ్ చేస్తుండగా ఆరు ట్రాక్టర్లు ఇసుకలోడుతో వస్తుండగా వాటిని ఆపి పరిశీలించి ఎటువంటి అనుమతి పత్రాలు లేనందున సదరు ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్ల పై కేసు నమోదు చేశారు. వారు సదాశివపేట వాగు నుండి ఇసుకను లోడు చేసుకుని వస్తున్నట్లు తెలిపారన్నారు. అక్రమంగా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## పలువురును పరామర్శించిన కాంగ్రెస్‌నాయకులు

**నర్మెట, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**
అనారోగ్యానికి గురైన వారిని, ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని వివిధ గ్రామాలకుచెందిన పలువురు కాంగ్రెస్ నాయకులను జిల్లా, మండలపార్టీ నాయకులు ఆదివారం సందర్శించి వారిని పరామర్శింంచారు. ఈసందర్భంగా నర్మెట మండలంలోని మచ్చుపహాడ్‌కు



చెందిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కార్యదర్శి పరిధిల యాదయ్య గత కొద్దిరోజుల క్రితం సర్జరీ జరిగిన విషయం తెలుసుకొని వారిని పరమశించి మనోధైర్యం చెప్పారు. అదేవిధంగా ఇసుకపోయితండాకు చెందిన రాజకుమార్ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు కొద్దిరోజుల క్రితం రోడ్డు



ప్రమాదంలో తీర్వగాయాలై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా ఇంటికి వెళ్లిపరామర్శించారు. అలాగే బొమ్మకూరు గ్రామానికి చెందిన మాలోతు చందర్ కుమారుడు మాలోత్ హనుమంత్ పురుగుల మందుతాగి ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా అతడిని పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, రాజబోయిన లక్ష్మీనారాయణ, చెవుల పరిసరాములు, వంగ భూపాల్ రెడ్డి, గొల్లపల్లి బాలచందర్, బుర్ర నరేష్, ఇనగల రవీందర్ రెడ్డి, గొట్టె రాజశేఖర్, భూక్య భవన్, రావుల బిక్షపతి, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దంపతులకు నేతల ఆశీర్వాదం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త**
నూతన దంపతులను పలువురు నేతలు ఆశీర్వదించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన చింతకాయల లక్ష్మీనారాయణ-సరోజనల కుమారుడు వినయ్ వివాహం స్నేహతో ఆదివారం జరిగింది. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అలాగే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట ఆయా పార్టీల మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బొమ్మ ధర్మబిక్షం స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధాం కావాలి

నర్స ంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

గీతపనివాళ్ల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన అమరజీవి బొమ్మ ధర్మబిక్షం మాజీ ఎంపి స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని గీత పనివాళ్ల సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి తిరుపతి అన్నారు. ఆదివారం నర్స ంపేట ద్వారకపేట రోడ్డులోని గౌడ సంఘం అడ్డా వద్ద గీత పనివాళ్ల సంఘం రాష్ట్ర 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ దేశ్యాప్తంగా ఉన్న గీత కార్మికుల హక్కుల కోసం మొట్టమొదటి ప్లార్లమెంటులో చట్టం తీసుకురావడానికి కృషి చేసిన బొమ్మగాని ధర్మబిక్షం నిర్మాణం చేసిన తెలంగాణ గీత పనివాళ్ల సంఘం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గీత కార్మికుల సమసనయలను ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు నిర్వహిస్తుందని తాటిచెట్లపై నుండి పడేటువంటి గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా, 50 సంవత్స రాలు నిండినటువంటి గీత కార్మికులకు పెన్షన్, తాటివనాలు పెంచుకోవడానికి భూమి తాటిచెట్లు, ఈత చెట్లు ఖర్జూర చెట్లు గిరకతాటి చెట్ల మొక్కలను అందించి వనాలు పెంచాలని ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి వాటి అమలు కోసం నిరంతరం పోరాటాలు చేసునతన్న గీత పనివాళ్ల సంఘం గీత కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్స ంపేట గౌడ సంఘం నాయకులు పాలకుర్తి కృష్ణ, జిల్లా నాయకులు చిర్ర శ్రీనివాస్‌గౌడ్, రజక మున్నూరు కాపు నాయకులు ఇల్లందుల సాంబయ్య, అల్వాల రమేష్, వేముల అయిల్‌సాంబయ్యగౌడ్, నాతి సదానందంగౌడ్, గండు శ్రీనివాస్‌గౌడ్, గోపగాని సందీప్‌గౌడ్, సట్ల రజినీకర్ పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పరీక్షల్లో విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నర్స ంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

శ్రీనివాస రామానుజన్ రాష్ట్ర స్థాయి గణిత, సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనిబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయిలో పథకాలను సాధించినట్లు పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ జావెద్ ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ, ఆడిటోరియంలో నిన్న జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో పాఠశాలకు చెందిన 8వ తరగతి కే.కౌశిక్ గణిత ఒలంపియాడ్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం, 4వ తరగతి మీర్ ఉస్మాన్ అలీ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ద్వితీయ స్థానం సాధించగా, గణిత సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో జిల్లా స్థాయిలో పదవ తరగతి మంజుల సాయికిరణ్, అనన్య, అర్జున్, అన్వేష్, సుహాన్, ప్రిన్స్, 9వ తరగతి అర్మాన్‌షా, ఫార్మన్‌షా, అబ్దుల్ ముఖీత్, మనోజ్ఞ, సుశాంత్, 7వ తరగతి అసద్, సుశాంత్, కొప్పు యశ్వంత్, విశ్వేశ్‌చౌహాన్, చెన్నబోయిన చరణ్, షహజాద్, 6వ తరగతి పుల్లూరి రాజాగౌడ్, శశిధర్, శ్రీనిధి, నాసిర్‌అలీ, 5వ తరగతి అంఖిత్‌చంద్ర, సాత్విక్, కృష్ణ, శ్రీహిత్‌రెడ్డి, చరణ్, 4వ తరగతి మీర్ ఉస్మాన్ అలీ, మహ్మద్ డ్యానిష్,షణ్ముఖప్రియ, 3వ తరగతి హిమాచరితారెడ్డి, ప్రేమ్‌విరాన్, తన్మయ్, శ్రీలు బహుమతులు సాధించారు. వీరికి కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం, ఏసిపి పింగిళి ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్, తిరుమలరావు, ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ అమరేష్‌లు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో రాణించి పాఠశాల పేరు ప్రతిష్టలనను ఇనుమడింపజేసిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జావెద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ ఇంచార్జి నాజియా, ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీమ్‌సులానతనా, రఘుపతిరెడినడ, శివరాజ్‌లతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.



## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కాపాడుకోవడమే లక్ష్యం

నర్స ంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కాపాడుకోవడమే మా ముందున్న లక్ష్యమని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గన్నారపు రమేష్, పంజాల రమేష్‌గౌడ్ అన్నారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం స్థానిక మేరభవన్‌లో దండు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో అసంఘటిత కార్మిక రంగాల్లో పనిచేసేటువంటి కార్మికుల కోసం కారినమకుల చేత కార్మికుల




కష్టంతో ఏర్పాటు చేసుకున్న నిధుల ద్వారా నడపబడుతున్నటువంటి కార్మిక శాఖకు కార్మికులే పెద్ద నిధి వారి కష్టం వారి శ్రమే ఆ శాఖలో వస్తున్న నిధులు, కార్మికులు తమ శ్రమను రక్తతంతో నడిపించి అంత్తులకొద్ది అందమైన భవనాలు నిర్మిస్తూ, ఆ నిర్మాణాల ద్వారా వస్తున్నటువంటి 1 శాతం సెస్ ద్వారా జమవుతున్న వందల, వేలకోట్ల రూపాయల నిధి కారినమకుల కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నది. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులను గుర్తించి వారికి కార్మిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులను జారీ చేయడంతో పాటు కార్మికులకు గుర్తింపు పాసుబుక్‌లను కూడా మంజూరు చేశారు. ఈ పాసు బుక్‌ల ద్వారా నిజమైన కార్మికులు ప్రతి రోజు పని స్థలాల వద్ద మేస్త్రీ లేదా యజమానితో హాజరును నమోదు చేసుకోవాల్సి ఉంటుందని ఆ విధంగా 90 రోజులకు పైబడి కార్మికులు పని దినాలకు హాజరైన కార్మికునికి మాత్రమే సంక్షేమ పథకాలు అమలు చేయవలెనని నిబంధన యున్నది, ఇటువంటి కార్మికులకు ఒక కార్మిక సంఘాల దృవీకరణ పత్రాల తప్ప ఏ విధమైనటువంటి ప్రభుత్వ దృవీకరణ ఉండదు కాబట్టి అందునా భవన నిర్మాణ రంగాలలో పనిచేసేటువంటి కూలీలు నూటికి 99 శాతం మంది నిరక్షరాస్యులు అయి ఉండడం ఉన్న ఒక్క శాతం మందరికి కార్మిక శాఖ గురించి, దాని ద్వారా వచ్చే సంక్షేమ పథకాల గురించి అవగాహన లేకపోవడం అవగాహన కల్పించాల్సినటువంటి అధికారులు ఆ యొక్క కార్మికుల అడ్డాల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడం, తద్వారా ఈ కార్మిక శాఖ ద్వారా పొందేటువంటి లబ్ధికి కారినమకులను కాక, కార్మికేతరులను(అర్హులు కాని వారు) అందరిని ఈ సంక్షేమ శాఖ నందు సభ్యులుగా నమోదు చేసి నిబంధనలను తుంగలో తొక్కి, కార్మిక శాఖ ఖజానాను లూటి చేయడానికి అనేక విధాలుగా సంవత్సరాలుగా కార్మిక శాఖలో పనిచేసినటువంటి వారు మోసపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక జిల్లా సమితి సభ్యులు, కడమంచి యాదగిరి, బదరబోయిన యాదగిరి, బొట్ల శ్రీనివాస్, యూ.రవి, యోగానందచారి, నల్లతిగల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

పలు వివాహాలకు నర్స ంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడినడ హాజరై వదూవరులను ఆశీర్వదించారు. నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండి బిక్షపతి కూతురు వెన్నెల-శరత్‌కుమార్‌ల వివాహ వేడుకకు హాజరై వదూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్స ంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైరనమన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా శ్రీపాల్‌రెడ్డి, సాయికృష్ణ, చెన్నకేశవులు, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, ఈదునూరి దిలీప్, భీమాని మధు, నరగామ పార్టీ అధ్యక్షులు అనుముల శ్రీదర్‌రెడ్డి, మట్ట బిక్షపతి, కావటి కోటేశ్వర్, జక్కుల సమ్మయ్య, జన్ను నర్సయ్య, తదితరులు వదూవరులను ఆశీర్వదించారు.






### నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## బాలవికాస సేవలు సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 16, ప్రజా ప్రభాతవార్త

ప్రజాసేవే లక్ష్యంగా బాలవికాస సంస్థ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాలవికాస వాటర్ ప్లాంట్ ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పుచ్చకాయ కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం నాచినపల్లి గ్రామంలో బాలవికాస నీటి శుద్ధీకరణ పథకం 19వ వార్షిక మహాసభ లో ఆయన మాట్లాడుతూ గ్రామంలో 2006లో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేయడం



జరిగిందని, ఆ రోజు నుండి ప్రతి సంవత్సరం వార్షిక మహాసభను క్రమం తప్పకుండా జరుగుతూనే ఉందని, ప్రతి నెల కమిటీ సమావేశం జరుగుతుందని, 2024 వరకు గ్రామ అభివృద్ధి పరుస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న బాలవికాక సంస్థ నిర్వాహకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహాసభలో వాటర్ కమిటీ సభునయలకు పాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆరినడనేటర్ సుదనబోయిన ఇజ్జగిరి, మాజీ సర్పంచ్ పెండ్యాల మమత రాజు, మాజీ ఉపసర్పంచ్ జంగా రాజిరెడ్డిలు పాల్గొన్నారు.

**-నూతన కమిటీ ఎన్నిక...**

నూతన కమిటి ఎన్నిక అధ్యక్షులుగా కన్నబోయిన చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా మాదాసి సాంబయ్య, కార్యదర్శిగా కొత్తపల్లి శివ, సహాయకార్యదర్శిగా వడ్డెపల్లి కిరణ్, కోశాధికారిగా జన్ను కిరణ్, కమిటీ సభునయలుగా బండారు ఉప్పలయ్య, నల్ల భాస్కర్‌రెడ్డి, శ్రీరామోజు లక్ష్మీనారాయణ, జెట్టి ప్రభాంత్, గోవిందు, ఎలేందర్, వడ్డెపల్లి బంగారి, పెండ్యాల సూరయ్య, తదితరులు నూతన కమిటీని ఎన్నుకున్నారు

## వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నెక్కొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

నెక్కొండ మండల భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, సురేఖ దంపతుల ఏకైక కుమార్తె



శ్వేత-అరవింద్‌ల వివాహ వేడుకకి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. సంగాని సూరయ్య, ఆకుల శ్రీనివాస్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి కొమ్ము రమేష్‌యాదవ్, జాటోతు రమేష్‌నాయక్, కట్కూరి నరేందర్‌రెడినడ, ఈదునూరి వెంకన్న, కారింగుల సురేష్, గడ్డం రమేష్, బొడ్డుపల్లి రాజు, మాంగి రాజు, ఈదునూరి శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టర్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

సింగరేణి కాంటాక్ట్ కార్మికుల పెంచకుండా 18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని అంశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వము, సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం విడనాడాలని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు ఇటీవల భూపాలపల్లి పర్యటనకు వచ్చిన సింగరేణి సి ఎం డి బలరాంకు సమస్యల వినతి పత్రము అందజేశామన్నారు. దీనిలో భూపాలపల్లి సింగరేణిలో పనిచేస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికులు అందరూ కలిసి వారికి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి సంవత్సరము దాటిపోయినప్పటికీ పోయినప్పటికీ కనీస వేతనాలను జీవోలను రివైజ్ చేయలేదని, దీనివల కాంట్రాక్టు కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని వారి



బాధను వ్యక్తం చేశారు. తక్షణమే కనీస వేతనాలు జీవోలను రివైస్ చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని వారిని కోరారు. గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా చట్టబద్ధంగా అయినా ఒప్పందంలోని పెండింగ్ అంశాలను సింగరేణి యజమాన్యం పరిష్కరించలని చర్యలు చేపట్టాలని వారిని కోరారు. తక్షణమే ఈఎస్ఐ ఖాతా లలో డబ్బులను చెల్లించి కాంట్రాక్టు కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని, సీఎం పిఎఫ్ పాసు బుక్కులను అప్డేట్ చేసి కాంటాక్ట్ కార్మికులందరికీ అందించాలని సి ఎండి గారికి వినతి పత్రము ఇచ్చి వారిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు నాయకులు మడికొండ స్వామి, ఆనంద్, పైడి రమేష్, సరళ, రమ, బిక్షపతి, బాబు, సారయ్య, ఆదిరెడ్డి, శంకర్, సంపత్, తిరుపతి, మొగిలి, శ్రీనివాస్, భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## కేసిఆర్ పుట్టినరోజు కానుకగా ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటాలి

**మాజీ ఎమ్మెల్యే గండ్ర**

*భూపాలపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 17 న తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మొక్కలు నాటాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ తన మేధో పుత్రిక హరితహారం ద్వారా తెలంగాణ భూతల్లికి ఆకుపచ్చని చీర చుట్టారు. ఈ నెల 17 న కేసిఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటి కేసిఆర్ గారికి పుట్టినరోజు కానుకగా వృక్షార్చన చేయాలని పిలుపునిచ్చారు. అదే విదంగా మొక్కలను నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యత కూడా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధన కోసం పని చేయాలి

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

లక్ష్యసాధన కోసం సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు పనిచేయాలని సంస్థ సి అండ్ ఎండి ఎం బలరాం అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 8వ గనిని సందర్శించగా గని మేనేజర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో నాయకులు సింగరేణి కార్మికులు ఘన స్వాగతం పలికారు. వివిధ కేటగిరీలో యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు ప్రమోషన్ కల్పించాలని, గనిలో మ్యాన్ రైడింగ్ ని విస్తరణ పనులు చేపట్టాలని కోరారు. గని సందర్శనకు వచ్చిన సీ అండ్ ఎండి బలరాంకు మెమొంటో అందజేశారు ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ సూర్యనారాయణ, భూపాలపల్లి ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి , ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఐఎన్టియుసి భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు పసునూటి రాజేందర్, బత్తుల వెంకటేశ్వర్లు, యూనియన్ సెక్రెటరీ అలీమ్, శంకర్, బొడ్డు అశోక్, సమ్మి రెడ్డి, రాజయ్య, మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జి గడిపే చక్రపాణి, శివ పాల్గొన్నారు.

## మాల పోరాట సమితి అధ్యక్షులుగా వేముల నరేందర్

*రేగొండ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :*



తెలంగాణ మాల పోరాట సమితి మండల అధ్యక్షులుగా వేముల నరేందర్ ను నియమిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొనుగంటి మధుకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని కొడవటంచ గ్రామానికి చెందిన వేముల నరేందర్ మాల కులస్తుల కోసం చేస్తున్నడంతో ఆయన పనిని గుర్తించి మండల అధ్యక్షులుగా నియమించినట్లు తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మధుకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మాల కుల, అనుబంధ కులాల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. అంబేద్కర్ కలలు గన్న సమాజం కోసం పోరాడుతానని, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తానని అన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి మృతి

*గణపురం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



మండలంలోని గాంధీనగర్ మైలారం గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. గాంధీనగర్ గ్రామానికి చెందిన మోటపోతుల రాజు (35) ఆదివారం సాయంత్రం తన సొంత ట్రాక్టర్ పై గ్రామం నుండి మైలారం గుట్ట వైపు వెళ్తుండగా మిషన్ భగీరథ రోడ్డు సమీపంలోకి రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది దీంతో ట్రాక్టర్ కింద పడిన రాజు కాళ్లు నుజ్జు నుజ్జయ్యాయి. వెంటనే స్థానికులు పరకాల ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలోనే రాజు మృతి చెందాడు. మృతి చెందిన రాజుకు భార్య రజిత ముగ్గురు కుమారులున్నారు.

## చెరువులో పడి మత్స్యకారుడి మృతి

*రేగొండ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :*



చెరువులో పడి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కొడవటంచ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పోలు ఓదేలు (46) శనివారం సాయంత్రం గ్రామ సమీపంలోని కోనేరు చెరువులోకి చేపలు పట్టేందుకు వలలు వేశాడు. చేపల కోసం వేసిన వలలో ప్రమాదవశత్తు చిక్కుకొని ఊపిరాడక మృతి చెందినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. మృతిని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి కుమారుడు, నలుగురు కూతుర్లు ఉన్నారు. మృతి చెందిన నిరుపేద మత్స్యకారుడి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర

*గణపురం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రంలోని రౌతు స్వర్ణలతాదేవి కిషోర్ దంపతుల కుమార్తె వైష్ణవి దేవిని నూతన వస్త్రాలంకరణ సందర్భంగా ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ బి న్యూస్ వ్యవస్థాపకులు రమేష్, కాంగ్రెస్ నాయకులు రేపాక రాజేందర్, రావి నరసింహారెడ్డి, ఎండి చోటి మియా, విడిదినేని అశోక్, కట్కూరి శ్రీనివాస్, బోనాల రాజమౌళి, మోటపోతుల శివ శంకర్ గౌడ్, వడ్లకొండ నారాయణ గౌడ్, సుంకరి సుధాకర్ రెడ్డి, పోశాల మహేష్ ఓదాకర్, తదితరులున్నారు.

## జాతీయస్థాయి క్రీడల్లో జిల్లాకు పేరు తెచ్చిన మాలోతు సింధు

**- ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*




38వ జాతీయ క్రీడా పోటీలలో భాగంగా ఫిబ్రవరి 9న ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన రిలే అథ్లెటిక్ విభాగంలో జిల్లాకు చెందిన మాలోతు సింధు కాంస్య పతకం సాధించిన సందర్భంగా కూనంనేని సాంబశివరావు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికితీస్తున్నటువంటి న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ వారిని, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడానికి ప్రోత్సహించిన మాలోత్ సింధు కోచ్ నరేష్ మరియు తండ్రి మాలోతు లక్ష్మణ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె షబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, ఎస్.జి.ఎఫ్ సెక్రెటరీ వాసిరెడ్డి నరేష్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎండీ.బాబ్జి,భద్రాద్రి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ రమేష్, రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ సెక్రటరీ నబి,హాకీ కోచ్ ఇమామ్, కోచ్ నాగరాజు, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు హాజరుకావాలని కలెక్టర్కు ఆహ్వానం

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*



ఈనెల 23 వ తేదీ ఆదివారం కొత్తగూడెంలో జరగబోయే కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా యువజ.న మరియు క్రీడా అధికారి పరంధామయ్య రెడ్డి, వివిధ క్రీడల ప్రెసిడెంట్లు సెక్రటరీలు పాల్గొనడం జరిగినది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల కరాటే పోటీలను కొత్తగూడెంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ టోర్నమెంట్లో అందరూ పాల్గొనవలసిందిగా కోరడం జరిగింది. ముఖ్యంగా వివిధ కేటగిరిలో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. కట , కుమితి విభాగాల్లో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను కనపరుచుకోవాల్సిందిగా టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇంద్రాల శ్రీధర్ తెలియపరిచినారు.

# కాంగ్రెస్ పార్టీని ఎవరూ కాపాడలేరు

## ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి

## సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కామ్రేడ్ హలావత్ లింగన్న పిలుపు



*మహబూబాబాద్, ఫిబ్రవరి 16,ప్రభాత వార్త,*

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీని భవిష్యత్ లో ఎవరూ కాపాడలేరని, హామీలను అమలు చేయకుంటే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున నీలదీయడం కాయమని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న స్పష్టం చేశారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని సామ పూలక్క నగర్ బట్టు అంజయ్య నగర్ కాలనీలలో ఫిబ్రవరి 20 న సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా ను విజయవంతం చేయాలని గోడ ప్రతులను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా కామ్రేడ్ లింగన్న మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యామ్నాయ ఆర్థిక వనరులను, ఆదాయాన్ని సమకూర్చుకునే దిశగా, ఆలోచన చేయకుండా గత పది సంవత్సరాల బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని మొత్తం అప్పుల కుప్పగా మార్చిందని(చచ్చిన పామును అదే పనిగా కొడితే ఏమాత్రం ప్రయోజనం ఉండదు.)పదే పదే మాట్లాడుతూ తప్పించుకోవడానికి ప్రయత్నిస్తే ప్రజలు క్షమించరని అన్నారు. కొత్త రేషన్ కార్డుల ను ప్రింట్ చేసి పంపిణీ చేయలేని స్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఎలా నడుపుగలదో ననే సందేహాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను పదేండ్ల కాలంలో ఏమాత్రం పటించుకోలేదనే కోపంతోనే కేసీఆర్ ను ఓడించి కాంగ్రెస్ ను గెలిపిస్తే పాలనలో (అందులో ప్రజా పాలన) మార్పు లేకుంటే ఎలా అని జనార్ధన్, సహదేవ్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు నెలకు 25 వందలు, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు, రైతు భరోసా, కొత్త పెన్షన్ లు తదితర ఆరు గ్యారెంటీలను ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయాల్సిందేనని లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలలో దోషిగా నిలబడక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామపాపయ్య బట్టు చైతన్య ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి తెలబోయిన లక్ష్మయ్య పట్టణ నాయకులు కుక్కమూడి యాకయ్య కట్ల నాగరాజు కుక్కమూడి అనిత సోమన్న మలోత్ శ్రీను దేవేంద్ర చిల్లా మోనిక షాబుద్దీన్ మహేష్ సుజాత ప్రమీల ఎల్లమ్మ సూరయ్య పాల్గొన్నారు.

## ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

*మధిర ఫిబ్రవరి16 ప్రభాతవార్త*

మిర్చి పంటను సాగు చేసే ఖమ్మం జిల్లాలో రైతన్నను ఆదుకునే దిశగా ఖమ్మం కేంద్రంగా మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా నాయకులు మందా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కల్లాల్లోని మిర్చి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడిన రైతు సంఘం బృందం మాట్లాడుతూ, దళారుల బారిన పడి మిర్చి రైతులు మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఖమ్మం జిల్లాలో పరిసర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు మండలాల్లో పెద్ద ఎత్తున మిర్చి పంటను సాగు చేయడం జరుగుతుందని ప్రతి ఏడాది రైతులు పండించిన పంటను అమ్ముకునే సమయంలో సరైన మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని, అలాగే మిర్చి పంటకు క్వింటాలకు 25000 మద్దతు ధరను నిర్ణయించి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మంద సైదులు డిమాండ్ చేశారు. ఈ సమస్యపై మిర్చి రైతులతో ఖమ్మం మిర్చి మార్కెట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు తెలియజేశారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ప్రభుత్వాల కళ్ళు తెరిపించాలని. అప్పుల బాధలో ఉన్న రైతులకు ఆత్మహత్యలు శరణ్యం కాదని గిట్టుబాటు ధర రైతుల హక్కు అని పోరాడి సాధించాలని తెలంగాణ రైతు సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మందడుపు ఉపేంద్ర, నాయకులు కాలసాని కృష్ణ, షేక్ ఉద్దండు సాహెబ్, కొంగర రంగా, బట్ట సైదులు, సంపసాల గోపాలరావు లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## . కెవిఆర్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం

*మధిర ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



మధిర పట్టణంలోని కెవిఆర్ జనరల్ హాస్పి టల్ లో నూతనంగా మంజూరైన రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఆయనకు ఆసుపత్రి అధినేత జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, డా. అరుణ కుమారి దంపతులు ఆస్పత్రి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, మధిర ప్రాంతంలో ప్రభుత్వం ద్వారా పేద మధ్యతరగతి వర్గాలకు వైద్య సేవలను ఉచితంగా అందించే ఆరోగ్యశ్రీ పథకం ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఈ ప్రాంత ప్రజలను కోరారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వివిధ రకాల సేవలు గురించి డాక్టర్ కోటా రాంబాబుని అడిగి తెలుసుకున్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలో వైద్య సేవల కోసం వచ్చే ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ ఆదరా భిమానాలతో వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలని ఆయన ఆసుపత్రి యాజమాన్యం కు సూచించారు.

## జిల్లా స్థాయి టాలెంట్‌టెస్టులో ద్వితీయం స్థానం సాధించిన టీవీఎం విద్యార్థి



*మధిరరూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:*

ఖమ్మంలోని సైన్స్ మ్యూజియంలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి పరిశ సీతారత్నం టాలెంట్‌టెస్టులో మధిర టీవీఎం ఉన్నత పాఠశాలకు చెందిన చింతోజు సాయిగౌతమ్ జిల్లాస్థాయిలో ద్వితీయస్థానం సాధించడమే కాకుండా రూ. ఆరువేల నగదు బహుమతిని పొందడం జరిగిందని పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా మధిర మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ సాయిగౌతమ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం వివిధ సంస్థలు నిర్వహించిన టాలెంట్‌టెస్టుల్లో విజేతగా నిలిచిన గౌతమ్ పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో కూడా రాణించి 10జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. సాయి గౌతమ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం



*ఎర్రుపాలెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:*

గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతుందని మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ విమర్శించారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి పరిపాలన చేతకాక కేసీఆర్‌మీద అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. ఇప్పటివరకు ఒక్క హామీని కూడా సరిగా పూర్తిచేయలేదన్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాన్ని ఎదుర్కోలేక కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సోమవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించి సేవా కార్యక్రమాలు చేయాలని నాయకులు, కారన్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం అయ్యవారిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కలసాని వెంకటనారాయణ సోదరుడి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యన్నం శ్రీనివాసరెడ్డి, శీలం కవిత, చిత్తారు నాగేశ్వరరావు, సేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సంక్రాంతి కృష్ణారావు, తిరుపతిరావు, నారాయణ పాల్గొన్నారు.





## సేవాలాల్ వెంకన్నకు కేరళ బంజారా అసోసియేషన్ ఘన సన్మానం

*మహబూబాబాద్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త,*



సేవాలాల్ వెంకన్న నాయక్ ను నిట్ కాలికట్ .. కేరళ ప్రొఫెసర్లు శనివారం ఘనంగా సన్మానించారు కేరళ రాష్ట్రంలోని కాలికట్ జాతీయ స్థాయిలో నిట్ ఏర్పడి 70 సంవత్సరాల కాలం లో మొట్ట మొదటి సారిగా... కేరళ రాష్ట్రము లో బంజారా ప్రొఫెసర్లు, బంజారా విద్యార్థుల ఆధ్వర్యం లో జరిగిన సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు భోగ్ భండారో వేడుకలకు ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా సేవా లాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ మానుకోట నుండి పాల్గొని మాట్లాడుతూ.. లో సేవా లాల్ మహారాజ్ జయంతి నీ నిర్వహించాడు..గర్వంగా ఉందని ..సంత్ జీవిత చరిత్రను ను, బంజారా జాతి ఉన్నతిని, విద్యార్థులకు వివరించారు, సేవా లాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 ను జాతీయ సెలవు దినంగా ప్రకటించాలనీ అన్నారు. దేశం లోని అన్ని నిట్ కాలేజీలలో జాతీయ స్థాయిలో జయంతి వేడుకలు నిర్వహించాలని అన్నారు. యువత సేవాలాల్ మార్గంలో నడవాలి, జాతి సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ ఐపీఎస్ గులోత్ లక్ష్మణ్ నాయక్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కేరళ, గుగులోత్ మహేష్ నాయక్, డాక్టర్ బి.ఎస్ నాయక్, ద్వీపు. పాండ్య నాయక్, ప్రొఫెసర్ భూక్య శ్రీను నాయక్, గుగులోత్ నందులాల్ నాయక్, బోడ సుమన్ నాయక్, వంశీ నాయక్, వివిధ రాష్ట్రాల నుండి బంజారా విద్యార్థులు పాల్గొన్నారు.

## మిర్చి క్వింటాకు రూ.25వేల ధరతో ప్రభుత్వమే కొనుగోలు

*మధిరరూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:*

గత రెండు సీజన్లలో మిర్చి సాగుచేసి కనీస ధర లభించక, వైరస్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయని, రైతుల జీవితాలను వ్యాపారస్తుల లాభాల వేటకు వదిలేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని రైతుసంఘం జిల్లా నాయకుడు మందా సైదులు ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని రొంపిమళ్ల, ఆత్కూరు, దేశినేనిపాలెం, నిధానపురం గ్రామాల్లో కల్లాల్లో ఆరబోసిన మిర్చి పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద జరిగే ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ఆందోళనతో ప్రభుత్వాల కళ్లు తెరిపించాలని, అప్పుల బాధలో ఉన్న రైతులకు ఆత్మహత్యలకు శరణ్యం కాదని గిట్టుబాటు ధర రైతుల హక్కు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు మందడపు ఉపేంద్ర, కాలసాని కృష్ణ, షేక్.ఉద్దండుసాహెబ్, కొంగర రంగా, బట్టా సైదులు, సంపసాల గోపాలరావు, రైతులు పాల్గొన్నారు.

## ఇసుక కుప్పల సీజ్

*మధిరరూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక కుప్పలను ఆదివారం తహసీల్దార్ రాంబాబు సీజ్ చేశారు. గ్రామసమీపంలోని ఏటి నుంచి ట్రక్కుల్లో తరలించి గ్రామంలోని ఓచోట ఇసుకను అక్రమంగా నిల్వ ఉంచారని గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తహసీల్దార్ రాంబాబు అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక చుట్టూ బౌండరీ గీయించి సీజ్ చేశారు. ఇసుకను అక్రమంగా తరలించి డంప్ చేస్తే అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన భట్టి

*మధిర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:*

మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా కుమార్తె సాత్వికస్వరాజ్ రంగ ల వివాహ వేడుకకు హాజరైన డిప్యూటీ సీఎం నవ దంపతులను ఆశీర్వదించారు.

## ఖబర్దార్ ఎర్రబెల్లి

**తల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసిన చరిత్ర నీది**

**మోసం కుట్రలు ప్రలోభాలలో దిట్ట నువ్వు**

**ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బేట బాబు**

*రాయపర్తి ప్రభాతవార్తఫిబ్రవరి 16:*



ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య యుతంగా పూర్తి మెజార్టీ ఎమ్మెల్యేలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోతుందని దయాకర్ రావు మాట్లాడడం ఆయన అధికార దహనానికి నిదర్శన్నారు. ఆదరించి అందలం ఎక్కించిన తల్లి లాంటి టిడిపి పార్టీని మోసం చేసి తన కుల బంధువులైన అనాటి టిఆర్ఎస్ పార్టీ ఎల్పీలో టిడిపి ఎమ్మెల్యేలను విలీనం చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. మోసం, కుట్రలు, ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేయడంలో దయాకర్ రావు దిట్ట కాబట్టి ఆయన కదలికలపై మాకు అనుమానం ఉందని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజల అభిమానం చూరగోరుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరాధారమైన ఆరోపణలు, బదనాం చేయాలని చూస్తే సహించేది లేదంటూ హెచ్చరిస్తూ ఖబర్దార్ దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ఎమ్మెల్యేల జోలికి వస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నామని, తెలుగుదేశం పార్టీలో అన్ని పదవులు అనుభవించి డబ్బులు పదవులకు కక్కుర్తి పడి తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మోసం చేసిన దయాకరావు ది నేరచరిత్ర అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడే నైతిక హక్కు లేదని తెలియజేస్తున్నామని తెలంగాణ రాజకీయాలలో నమ్మకద్రోహానికి ఎర్రబెల్లి దయాకర్ రావు వారసుడని వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబుతెలిపారు.

## తెలుగు రాష్ట్రాలలో ప్రప్రథమంగా ప్రారంభించింది ది స్వయంవార్

*ఫిబ్రవరి 16, ప్రభాతవార్త బాలసముద్రం :*



వరంగల్ లో ప్రారంభించిన ఈ స్టోర్స్ ఇప్పుడు దేశ వ్యాప్తంగా 85 బ్రాంచ్ లకు విస్తరించాయి. 12 రాష్ట్రాలు, 47 నగరాలలో వివాహది



శుభాకార్యలకు పిల్లలకు యువకులకు పెద్ద వాళ్లకు అందరికి అందుబాటులో కలెక్టన్స్, అందరికీ అందుబాటులో రీజనబుల్ ధరలలో షేర్వాణి, ఇండో వెస్ట్రన్, జోదపూరి, బ్లాజర్స్, సెమీ ఇండో వెస్ట్రన్ కుర్తా, పైజమా, మోడీ సెట్, పట్టు పంచె, పగిడి, మోజీడీ టై పెర్ఫ్యూమ్స్, దుపట్టా, లెనిన్ కుర్తాస్, షర్ట్స్ ప్రత్యేకత. డైరెక్టర్స్ కాసం మల్లికార్జున్, కాసం నమశ్శివాయ, కాసం కేదారినాథ్, కాసం శివ ప్రసాద్, పి యన్ మూర్తి, పుల్లూరు అరుణ్ కుమార్.



## లారీ ఢీ ఒకరు మృతి. మరొకరికి తీవ్ర గాయాలు.

*మంగపేట ఫిబ్రవరి16, ప్రభాత వార్త.*

ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని మండలంలోని కొత్త మల్లూరు గ్రామానికి చెందిన మాటూరి హన్మంతరావు(52) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం దుగినేపల్లిచేగర్శల గ్రామాల మధ్య చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్త మల్లూరుకు చెందిన హన్మంతరావు తన చిన్న కొడుకు శరత్ తో ఉంటూ కూలి పనులు చేసుకుని జీవిస్తున్నాడు. వాహనాన్ని తప్పించబోయి లారీని ఢీ కొట్టింది. అదుపు తప్పిన బైక్ కింద పడటంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి ఆదివారం ఆయన తోడళ్లుడుతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గీసురెల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో దుగినేపల్లి చేగర్శల మధ్య మణుగూరు నుండి మంగపేట వైపు వస్తున్న లారీ ఢీ కొట్టింది. దాంతో హన్మంతరావు అక్కడికక్కడే మృతి చెందగా తోడళ్లుడు మునిగెల నాగేశ్వరరావుకు తీవ్రగాయాలు అయ్యాయి. ఆయన్ని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించినట్లు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవపంచనామా చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు. హన్మంతరావుకు శంకరమ్మ, వరలక్ష్మీ అనే ఇద్దరు భార్యలు, జగదీశ్, శరత్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు.

## అడవిని గాలికోది లేసి నట్లేనా,,,?

**పనులు ఆగమాగం చేసివదిలి వేసెననే ఆరోపనలు,**

**కూలిన చెట్లను కూలినట్లే ఉండే తీసిందెక్కడా?,**

**పట్టీపట్టనట్లుగా పై అదికారుల వ్యవహారం,**

**చెట్లుకూలిన ఏడాదికి పనులు అవికూడ**

**అసంపూర్తిగానే,**

**మిగిలిన చెట్లపనులూ వదిలేసుడేనా?,**

**మొక్కపెట్టేది లేదు, , ముక్కలు తీసేది ఉండదు.**

*తాడ్వాయి(ప్రభాతవార్త(16ఫిబ్రవరి)*



మానవాలి మనుగడకు దోహదపడుతుందని,అందరు అంటారు. కాని మానవాలి మనుగడ కాదు అటవిశాఖ అధికారులకు దోహద పడుతుందనడం సరియైందనే విధంగా అటవీశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారనె ఆరోపనలు వస్తుణ్ణాయి. తాడ్వాయికి కూతవేటు లో మేడారంవెల్లే రోడ్డుకు పోయిన ఏడాదిలో ఆగస్టు 30 గారిదమారం,బీవత్సవం, తుపాను కురిసింది. దీనీప్రభావం అడవిపై పడింది తాడ్వాయినుంచి 6 కిలో మిటర్లు దూరంలొ అడవిలొ వేలచెట్లు పెద్దెగి, టేకు, లక్షల విలువగల చేట్లుకూలాయి.ఎవరొచ్చినా చూసిపోయి ఆరునెలలకు జాడతేలారు. తు,తూ మంత్రంగ పనులు!! ఖి కూలిన చేట్లను టెండర్లు పిలిస్తె ఇద్దరు వచ్చికలప టెండర్లు పట్టామని నాలుగు టాక్టర్లు పెట్టుముషన్ల ద్వారా కొంతమేరకు ముక్కలను తరలించారు ఎక్కడి అడవి అక్కడే కూలిన చెట్లుఉన్నాయి. మిగిలిన చెట్లపనులు వదిలే వేశారని ఆరోఫనలు, వస్తున్నా రయి.వీల్లు పనులు ఏం చేసినట్లో ఏమిచేపించినట్లో అనిఆరోపనలు వస్తున్నాయి. కోట్లరూపాయల విలువచేసే టేకు,పెద్దెగి, జిట్రేగి మద్ది చెట్లు తుపాన్ కు కూలిపోయాయి. ఇప్పటికి మొక్కపెట్టలేదు. కూలినచెట్లను తొలగించలేదు. అడవంతా పై అధికారులు పట్టించు కోకుండా గాలికి వదిలేశారనె వమర్సలు వస్తున్నాయి. పట్టెకెల్లినవి కొంచెం,వదిలినవి బాగా, అనేవిధంగా ఉన్నాయి. మేడారం రోడ్డుకే ఈసంఘటన జరిగింది. జాతరకు వెల్లె భక్తులు చూసి అంతేగాక అడవినష్టపోతె అటవి శాఖ అధికారులు ఎలా నిద్ర పడు తుంది .అని ప్రశ్నిస్తున్నారు . కోట్లలో నష్టమే కథా? ఖి కూలిన అడవులతొ వదిలేసిన చెట్లుకోట్లలొ నష్టంవాటిల్లుతుంది. జిల్లాపాలనా అధికారి డి ఎఫ్ ఓ నిశబ్దంగా ఉండటంలొ అంతర్యం ఏమిటని జిల్లాప్రజలు, ఉద్యోగులు,యవకులు, మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతం అయితె ఎశరూ చూడరు కానిమండల కేంద్రానికి కూతవేటు దూరం మేడారం వెల్లెరోడ్డకు జరిగిన దుర్ఘటన

# తొర్రూరు వార్త

## మురళి నాయక్ గురించి మాట్లాడే అర్హత శంకర్ నాయక్ కు లేదు

**కబ్జాలు చేసింది కక్కేదాకా మురళి నాయక్ వదలడు**

**మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ ప్రెస్ మీట్**

*ఇనుగుర్తి ప్రభతవార్త ఫిబ్రవరి 16*



మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని పది సంవత్సరాలుగా భూ కబ్జాలు చేసిన మీకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని మురళి నాయక్ గురించి మాట్లాడే అర్హత మీకు లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గంతో పాటు ఇనుగుర్తి మండలాన్ని అన్ని విభాగాలలో ముందుండే విధంగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని గత భిఆర్ఎస్ ప్రభుత్వం అసంపూర్తిగా మండలాన్ని ఏర్పాటు చేసి వదిలేస్తే ఎమ్మెల్యే మురళి నాయక్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి చొరవతో మండల కార్యాలయాలు ఏర్పాటు అవుతున్నాయని సేవాలాల్ పేరు చెప్పి గిరిజనుల వద్ద చందాలు వసూలు చేసి నిర్మించిన ఇంటిని కబ్జా చేసినట్లు మీ బంజారా నాయకులే ఆరోపిస్తున్నారని విమర్శించారు మహబూబాబాద్ చరిత్రలోనే 53 వేల ఓట్ల తేడాతో గెలిచి తన సత్తా ఏంటో నిరూపించారని ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని నీతి నిజాయితీకి మారుపేరైన మురళి నాయక్ పై విమర్శలు మానుకోవాలని లేకపోతే నియోజకవర్గం నుంచి తరిమే రోజులు వస్తాయని కబ్జాలు చేసింది కక్కేదాకా మురళి నాయక్ వదలడని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య,మండల ప్రధాన కార్యదర్శి మలిశెట్టి శ్యామ్, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,గ్రామ పార్టీ అధ్యక్షులు మామిడి జనార్ధన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాము సలీం, సూర్య నాయక్, రామ్ రెడ్డి, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కరాటే బెల్ట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన ఎస్ఎంఆర్ హైస్కూల్ విద్యార్థులు

*ప్రభాతవార్త సుబేదారి:*

ఆదివారం రోజు ఉదయం హనుమకొండ నక్కలగుట్ట ఎస్ఎంఆర్ హైస్కూల్లో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడ్ పరీక్షలో మాస్టర్ శ్రీధర్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచారు విద్యార్థుల యొక్క ప్రతిభ ఆధారంగా బెల్ట్ గ్రేడింగ్లను ఇవ్వడం జరిగింది ఈ గ్రేడింగ్ పరీక్షలో ఎస్ఎంఆర్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు బ్రౌన్ పసుపు గ్రీన్ బ్లూ గ్రేడ్ బెల్టులను సాధించారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎంఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ ముక్తేశ్వర్ మాట్లాడుతూ కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచి వివిధ బెల్ట్ గ్రేడ్ పరీక్షల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కరాటే వల్ల విద్యార్థులు స్వీయ రక్షణను చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ శ్రీధర్ తో పాటు కరాటేమాస్టర్స్ ,ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## మానవత్వం చూపించారు... సాయమందించారు...

*గూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన గుండెపాక సుగుణ అనారోగ్యంతో మృతి చెందగా ఆ



గ్రామానికి చెందిన పలువురు మానవత్వంతో స్పందించారు. ఆ కుటుంబానికి అండగా నిలించేందుకు ప్రయత్నించారు. ఈ మేరకు తమ బంధుమిత్రుల సహకారంతో సోషల్ మీడియా వేదికగా కొంత మొత్తాన్ని సమీకరించారు. వీరి అభ్యర్థనకు స్పందించిన పలువురు రూ.100 నుండి రూ. 1000 వరకు తమ వంతు సాయంగా అందజేశారు. ఇలా అయిన మొత్తం రూ. 40 వేలను ఆదివారం సుగుణ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విరాళాల సేకరణకు ముందు నిలిచిన దుగ్గి సారంగం తో పాటు కంకటి ముక్తేశ్వర్, భీమగాని యాదగిరి, పొగాకు వెంకటేశ్వర్లు, పడిగ మంగయ్య, పోరండ్ల రమేష్, పర్వతం వంశీ, బాషికాల సుధాకర్, బాషికాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చికి మద్దతు ధర చెల్లించాలి

*కేసముద్రం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

రైతులు పండించిన మిర్చి పంటను మార్క్ ఫెడ్,నాబార్డు సంస్థల ద్వారా ఖరీదు చేసి క్వింటాకు రూ. 25000ల చొప్పున మద్దతు ధర చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మార్తినేని పాపారావు డిమాండ్ చేశారు. కేసముద్రం లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరణలు చేసి రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు,




అన్ని వర్గాల ప్రజలకు, సమాన వాటాలు దక్కేలాగా చర్యలు తీసుకోవాలని, ఈ నెల 18న మండల కేంద్రాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని , పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, పాల్గొని నిరసనను వ్యక్తం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, చాగంటి కిషన్, అల్లుగొండ సావిత్ర, జాటోత్ వెంకన్న, నీరుటి జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*గంగారం, ఫిబ్రవరి 16, ప్రభాతవా ర్త*

మండలంలోని కోమాట్లగూడెం జడ్పి ఉన్నత పాఠశాలలో 20072008 ఎస్ ఎస్ సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. కు 15 సంవత్సరా ల తరువాత కోమాట్లగూడెం లో జడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా హెచ్ఎం మదుకర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరుగా తమ గురించి చెప్పుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అప్పటి తమ గురువులకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైప సురేష్, ప్రతాపని శ్రీకాంత్, పల్లె రమేష్, గిరగాని రవి, విద్యార్థులు స్వాతి, రజిత, స్పందన, సుమలత, విగ్నేశ్వర్, శ్రవణ్, రాజు, అశోక్, దేవేందర్, కార్తిక్, హరీష్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.



## దిగజారుడు మాటలు మానుకోవాలి

*కేసముద్రం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పై మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దిగజారుడు మాటలను మానుకోవాలని లేని తీరుకు ప్రజా క్షేత్రంలో మరోసారి ఆయనకు గుణపాఠం తప్పదని మాజీ టీపీసీసీ సభ్యుడు గుగులోతు దస్రు నాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి లు అన్నారు. కేసముద్రంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. మహబూబాబాద్ శివారులో స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ ఉత్సవ కమిటీ చైర్మన్ గా గిరిజన సాంప్రదాయ పద్ధతిలో గిరిజనుల భారీ ర్యాలీతో వెళ్లి సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించగా దీనిని



చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 50 వేల పై చిలుకు మెజారిటీతో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ మాత్రమేనని అన్నారు. ప్రభుత్వ సిడిఎఫ్ నిధులతో నిర్మించిన సంతు సేవాలాల్ గుడి ప్రాంగణం మొత్తం తన సొంత కష్టార్జితం అని శంకర్ నాయక్ చెప్పడం సిగ్గుచేటన్నారు. ఆ భూమి మొత్తం ప్రభుత్వ భూమి కాబట్టి అడ్డదారిలో తీసుకున్న ఇంటి నెంబర్ ను కూడా ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని, ఈ క్రమంలో సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి, ఆ పరిసర ప్రాంతం మొత్తం గిరిజన జాతికి చెందినదని, గుడి నిర్మాణం చేసి గిరిజన జాతికి అంకితం చేస్తానని ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రకటించడంతో దానిని జీర్ణించుకోలేని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాడన్నారు. దీనిని కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని అన్నారు. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మాజి పిఏసిఎస్ చైర్మన్ బండారి వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, భూక్య వెంకన్న, మార్కెట్ డైరెక్టర్లు వసంతరావు, అయూబ్ ఖాన్ ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ చిన్న వెంకన్న, తాజుద్దీన్, నవాజ్,సుమన్, మహేష్, సేవల్, శేఖర్ రెడ్డి, మహేష్, వీరు పాల్గొన్నారు.

## ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న బ్రహ్మశ్రీ నిశాంత్ శర్మ

*నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

పట్టణానికి చెందిన మాతంగి రాజశ్యామల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్



బ్రహ్మశ్రీ వెన్నంపల్లి నిశాంత్ శర్మకి విశ్వగురు వరల్డ్ రికార్డ్ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకనందా ఐకాన్ అవార్డు ప్రధానోత్సవం చేశారు. ఏర్పాటు చేసిన స్వామి వివేకనంద ఐకాన్ అవార్డ్స్ ప్రధానోతనసవంలో భాగంగా బ్రహ్మశ్రీ వెన్నంపల్లి నిశాంత్శర్మని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నిశాంత్ శర్మ మాట్లాడుతూ మాతశ్రీ మాతంగి రాజశ్యమల పంచాయతన దేవాలయంలో సేవలు చేయడంతో పాటు హైందవ ధర్మాన్ని కాపాడే అవకాశం కల్పించడం చాల సంతోషకరమన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, రాణిరుద్రమరెడ్డి తల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రాయిడి రవీందర్‌రెడ్డి సోదరి గోగుల జయశ్రీ మృతిచెందగా వారి భౌతిక కాయానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు, పట్టణ పార్టీ కార్యదర్శి మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## మామునూరు వద్ద కారు మోటార్ సైకిల్ ఢీ.

### ఒకరికి తీవ్ర గాయాలు.

### క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించిన పోలీసులు

*వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త*

అతివేగంతో వచ్చిన ఓ కారు అదుపుతప్పి, ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఖిలావరంగల్ మామునూరు సమీపంలో చోటు చోటు చేసుకుంది.





వివరాల్లోకి వెళ్ళినట్లయితే, వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన మధు తన ద్విచక్ర వాహనంపై వరంగల్ నుండి చెన్నారం వెళ్తున్న క్రమంలో వర్ధన్నపేట వైపు నుండి వరంగల్ వెళ్తున్న కారు మామునూరు వద్ద అదుపుతప్పి మోటార్ సైకిల్ ను ఢీ కొనడంతో మధు రోడ్డుపై బలంగా పడడంతో నడుము తొంటి భాగంలో బలమైన దెబ్బలు తగిలినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న మామునూరు ఎస్సై తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

నేటి యువకులు, విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో యువకులకు సైబర్ నేరాలపై అవగాహన హుజురాబాద్ ఏఎస్ఐ కమల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత ఫోన్ కాల్స్ కు స్పందించరాదని, దానివల్ల నష్టపోతామని అన్నారు. తెలియని వ్యక్తుల ఫోన్లను ఎత్తడం, వారికి రిప్లై ఇవ్వడం వల్ల మన ఫోన్ హ్యాక్ చేయడం జరుగుతుందని, కొంత మంది అత్యాశకు పోయి తమ బ్యాంకు పిన్ నెంబర్లు చెబుతుంటారని, దానివల్ల మనకే నష్టమని ఆమె తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవరికి మన వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ వివరాలను తెలియజేయరాదని ఆమె అన్నారు. ఎలాంటి అనుమానాలు ఉన్న పోలీసులను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు వినయ్, ధనుష్, కిరణ్, రాజు, రాజశ్రీ, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆర్థిక సంక్షోభం వచ్చే అవకాశం..!

**- మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ఇప్పుడు జీరో..!!**

**- అప్పులకోసం రేవంత్‌రెడ్డి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు**

**- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి**




*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ఇప్పుడు జీరో అని.. కేసీఆర్ పుణ్యమా అని పదిలక్షలకోట్లు అప్పుఅయ్యిందని, అలాగే రేవంత్‌రెడ్డి వచ్చాక అప్పులకోసం తెలంగాణ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారని.. రాష్ట్రంలో ఆర్థికసంక్షోభం వచ్చే అవకాశం ఉందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని సూర్యాపేట రోడ్డులోగల తులిప్ గార్డెన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డి మంచి మనసు వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అన్నారు. బీజేపీ ఉపాధ్యాయుల సమస్యలు, వారి వెంట ఉంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం డీఏ, సాలరీలు వెంటనే చెల్లిస్తున్నామని కానీ ఇప్పుడు తెలంగాణపరిస్థితి ఏమిటన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిప్పుడు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ఇప్పుడు జీరో.. కేసీఆర్ పుణ్యమా అని పదిలక్షల కోట్లు అప్పు అయ్యిందన్నారు. ఇక రేవంత్‌రెడ్డి వచ్చాక అప్పులకోసం తెలంగాణలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పాలసీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ వారం ముందే చెక్కులు ఇవ్వాలని మోడీ తెలిపారన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల అయినా కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారి ఉసురుపోసుకుంటున్నారన్నారు. ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూళ్లు అన్నారు వాటి ఊసేలేదని, ఇక రాష్ట్రంలో ఆర్థికసంక్షోభం వచ్చే అవకాశం ఉందన్నారు. మనకు హైదరబాద్ ఉంది కాబట్టి బతుకుతున్నామని, మోడీ వల్ల హైదరాబాద్‌లో అనేక కంపెనీలు వస్తున్నాయని, అదేవిధంగా అప్పులు పెరిగితే హైదరబాద్ వల్లకూడా మనకు ఆదాయం సరిపోదన్నారు. అమెరికాలో కూడా మేడిపండులా ఉంది కాబట్టి అక్కడ ట్రంప్‌ఈవిధంగా చేస్తున్నారన్నారు. నరేంద్రమోడీ పుణ్యమా పాకిస్తాన్‌ను భిక్షం ఎత్తుకునే పరిస్థితికి తీసుకవచ్చారన్నారు. దేశంలో కరోన, ఆర్థికసంక్షోభం వచ్చిన దేశంలో ఆర్థిక సంక్షోబం రాకుండా ముందుకు వెళ్లిందన్నారు. రాష్ట్రంలో 2వేల నాలుగువందల నుంచి రెండువేల ఏడువందల కిలోమీటర్ల జాతీయ రహదారిని మోడీ ఏర్పాటుచేశారన్నారు. వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్ పార్కు, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, రామగుండం ఫర్టిలైజర్ పరిశ్రమ నెలకొల్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క గ్రామపంచాయతీకి కూడా గత పదేళ్లుగా ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదని మొత్తం మోడీ ఇచ్చారని తెలిపారు. దేశంలో అత్యధిక మద్యం అమ్మకాలు జరిగేది తెలంగాణలోనేనని.. ఇదేనా అభివృద్ధి అంటే అని ఎద్దెవా చేశారు. బీజేపీ పార్టీ టీచర్ల సమస్యలపై నిస్వార్థంగా పనిచేస్తుందని, ఉపాధ్యాయులకు గెలిచాక ఒక కార్యాచరణ ద్వారా మీకు అందుబాటులో ఉంటామన్నారు. దేశంలో కుంభమేళాకు ఇప్పటివరకు 65కోట్ల మంది ప్రతీ కుటుంబం నుంచి వెళ్లారని ఇది అద్భుతమైన సంప్రదాయం అన్నారు. నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయ్యారు కాబట్టే దేశంలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చారన్నారు. సర్వ ఉత్తమ ఉపాధ్యాయుడు సరోత్తంరెడ్డిని గెలిపించాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ గుండెబోయిన విజయ రామరాజు, ఎమ్మెల్సీ, జిల్లా ఇన్‌చార్జి రాజమౌళిగౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్‌గౌడ్, జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'వార్త' కథనానికి స్పందన..

**-ప్రకృతి వనం ధ్వంసంపై కేసు నమోదు..!**

**-వివరాలు వెల్లడించిన ఎస్ఐ మ్యాక అభినవ్**

*కాటారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగయ్యకుంటలో చేపట్టిన ప్రకృతి వనం కొంతమంది దుండగులు ధ్వంసం చేశారు. ఈమేరకు 'ప్రభాతవార్త' కబ్జా కోరల్లో పల్లె



ప్రకృతి వనం అనే కథనాన్ని ఆదివారం ప్రచురితం చేసింది. కాగా ఇది వరకే రేగులగూడెం పంచాయతీ కార్యదర్శి బండారి క్రిష్ణవేణి అధికారుల ఆదేశాల మేరకు ధ్వంసం జరిగినట్లు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో పోలీసులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి నలుగురిపై కేసు నమోదు చేసి వివరాలను వెల్లడించారు. కాటారం మడలం గంగారం ఎక్స్ రోడ్డుకు చెందిన లింగాల ప్రవీణ్, బూడిదిపల్లెకు చెందిన కోరళ్ల శంకర్, జక్కుల రాజయ్య, దోమ తిరుపతిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇట్టి విషయంలో సదరు నలుగురిలో దోమ తిరుపతి గంగారం మూల మలుపు వద్ద ఇంటి నిర్మాణం చేపడుతుం డగా ప్రవీణ్, శంకర్, రాజయ్య అనే ముగ్గురు వ్యక్తులు ఇంటి నిర్మాణానికి సంబంధించిన కొయ్యలు అసవరం కాగా సమీపంలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో పెరిగిన చెట్లను నరికి నిర్మాణం చేపడుతున్న దోమ తిరుపతి అనే వ్యక్తికి అప్పగించినట్లు తెలిపారు. దీంతో తిరుపతి నిర్మిస్తున్న ఇంటి వద్దకు చేరుకొని పల్లె ప్రకృతి వనంలో అక్రమంగా నరికిన సుమారు 80దుంగలను స్వాధీన పర్చుకొని రేగులగూడెం గ్రామ పంచాయతీలో భద్రపరిచినట్లు తెలిపారు. కాగా అక్రమంగా ప్రభుత్వ ప్రాపర్టీ అయినా పల్లె ప్రకృతి వనంలో పెరుగుతున్న చెట్లను అక్రమంగా నరికినందుకు గాను, అట్టి దుంగలను తిరుపతి అనే వ్యక్తికి అప్పగించినందుకు గాను నలుగురుపై కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై అభిన వ్ మాట్లాడుతూ..ఎవరైనా సరే ప్రభుత్వ, ప్రజాధనాన్ని నిర్వీర్యం చేస్తే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని, చట్టపరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై అభినవ్ తెలిపారు.




# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి*



నేటి సోమవారం జరుగనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలో శాసన మండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, జిల్లా యంత్రాంగం ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం తాత్కాలిక రద్దును ప్రజలు గమనించాలని ఆయన సూచించారు.

# టిపిసిసి ప్రసిడెంట్‌ను కలసిన మాజీ మేయర్

హన్మకొండ బ్యూరో, ( ప్రభాత వార్త)



వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు ఆదివారం హైదరాబాద్ లో టీ పీ సి సి ప్రసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కలిశారు. మేయర్ దంపతులు ఇద్దరూ అధ్యక్షున్ని కలవడం వెనుక ఆంతర్యం ఏమిటి అని నగరంలో చర్చ జరుగుతుంది.ఎర్రబెల్లి స్వర్ణ ప్రస్తుతం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.అక్కడే మంత్రి సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోగక వర్గం కావడం చర్చకు దారి తీసింది.మొదటి నుండి ఎర్రబెల్లి వర్సెస్ కొండా ల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్న విషయం అందరికి తెలిసిందే.పేరుకు పార్టీ ఒక్కటే అయినా ఇద్దరు కలిసి ఒక్క స్టేజ్ లో పాల్గొనడం తక్కువే.జిల్లాలో మంత్రి వల్ల తనకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని అధ్యక్షుల ముందు తన గోడును వెల బుచ్చు కున్నారా ,ఏమైనా నామినేట్ పదవుల విషయంలో కలిసారా అని చర్చ జరుగుతుంది. వారు కలిసిన సందర్భంగా వరద రాజేశ్వర్ రావును సంప్రదించగా జనరల్ విషయాలు మాట్లాడినట్టు చెప్పి విషయాన్ని కాంట్రవర్సీ చేయద్దు అన్నారు. ఏదీ ఏమైనా మాజీ మేయర్ దంపతులు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నీ పట్టుకొని ఉంది పదవిలో ఉన్న ,లేకున్నా కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు .రానున్న రోజుల్లో ఏమైనా జరగవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

**వార్డెన్ నిర్లక్ష్యం అంటున్న బంధువుల ఆందోళన**

*వాజేడు ప్రభాత వార్త*



జ్వరంతో బాధపడుతూ ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు ఆశ్రమ పాఠశాలలో చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పేరూరు ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సోయం వినీత్ (14) అనే విద్యార్థికి మంగళవారం జ్వరం వచ్చింది. అక్కడి హెల్త్ వర్కర్ జ్వరం టాబ్లెట్ ఇవ్వడంతో ఆ పూటకు జ్వరం తగ్గింది. రెండు రోజులు సెలవు రావడంతో ఆ విద్యార్థి ని ఇంటికి పంపించారు.ఇంటికి పంపిన తర్వాత మరల జ్వరం రావడంతో తన మేనమామ శ్రీకాంత్ ధర్మవరం ఆర్.ఎం.పి వద్ద వైద్యం చేయించారు. అయినప్పటికీ తగ్గకపోగా కడుపులో నొప్పి రావడంతో ఏటూరు నాగారం వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.మృతుడి తల్లి శైలజ హైదరాబాదులో ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తుంది. తండ్రి ఈ విద్యార్థి చిన్నతనంలోని కుటుంబాన్ని వదిలేశాడు. వార్డెన్ ఉపాధ్యాయుల నిర్లక్షియం వల్లనే విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు.ఆరోగ్యం పట్ల నిర్లక్షియం చేయకుండా వైద్యం ముందే అందించినట్లయితే విద్యార్థి చనిపోయేవాడు కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనతో పేరూరు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు